
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 06, నవంబర్ 2025 16 పేజీలు





# ఆలయాల్లో కార్తీక.. శోభ

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాల ప్రాంగణాలలో భక్తి, వైభవం నిండిన వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలకి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణాలు దీపాలతో, పూలతో అలంకరించారు. హరహర శంభో శంకర నినాదాలతో భక్తులు ఆలయాలను మార్మోగించారు.

వివరాలు లోపలి పేజీల్లో..



# యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

**యాదగిరిగుట్ట, నవంబర్ 05,ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కొండపైన సందడి నెలకొంది. బుధవారం సెలవు దినం కావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు నిండిపోయాయి. కొండ కింద గల లక్ష్మీ పుష్కరిణి,అన్నదాన సత్రం, కళ్యాణకట్ట,పార్కింగ్ ఏరియా భక్తులతో నిండిపోయింది.

2 లో..



# కొనుగోళ్లకు.. కొత్త చిక్కులు

2 లో..

- సిసిఐ ఆంక్షలతో పత్తి రైతులకు తప్పని తిప్పలు
- ఎకరాకు ఏడు క్వింటాళ్లు కొనేలా నిబంధనలు
- 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్
- అయోమయంలో పత్తి రైతులు

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) :** పత్తి పంట కొనుగోలులో కొత్త నిబంధనలు అమలు చేస్తున్నడంతో పత్తి రైతులకు కొంత చిక్కులు వచ్చి పడ్డాయి. అసలే తీవ్ర వర్షాల కారణంగా పత్తి రైతులు కోలుకోలేని పరిస్థితిలో ఉండిపోయారు. అధిక వర్షాలకు పత్తి తడిసి ముద్దయింది. తీవ్రంగా నష్టపోయారు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఈ సంవత్సరం పత్తి కొనుగోళ్లలో కొత్త నిబంధనలు అమలు చేస్తుండడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉండిపోయారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది.

ఎకరాకు 7 క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించారు. గతంలో ఎకరాకు 12 క్వింటాళ్ల కొనుగోలు చేసి ప్రస్తుతము ఏడు క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేయడం అన్యాయం అంటు న్నారు. దీనికి తోడు

# మైనర్ బాలికపై లైంగిక వేధింపులు

## ఫోక్స్ కేసు నమోదు

## నిందితుని అరెస్ట్

**మోత్కూర్ నవంబర్ 5 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై వేధింపులు ఘటనపై బుధవారం నిందితుని రిమాండ్ తరలించారు. మోత్కూర్ సిఐ సి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన 15 ఏళ్ల బాలికపై గాంధీనగర్ ప్రాంతానికి చెందిన రాంపాక మహేందర్ అనే వ్యక్తి గత కొంతకాలంగా లైంగిక వేధింపులు చేస్తూ వచ్చాడని బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడు వలిగొండ రోడ్డు లో చికెన్ షాప్‌లో పనిచేస్తూన్నాడు. వరుసకు

2లో..



# నిద్రపోతున్న.. నిఘా!

- నిలువు దోపిడీ గురవుతున్న కర్షకులు
- యదేచ్ఛగా సాగుతున్న జీరో దందా
- తప్పుడు తూకాలతో టోకరా
- దూది రైతులకు తప్పని దుఃఖం
- తేమ పరీక్షలో పత్తి రైతు చిత్తు
- బ్రోకర్లు మధ్య దళారీలు కుమ్మక్కు
- అందిన కాడికి కుమ్ముడే

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో పత్తి మార్కెట్లలో రైతుల రక్తచెమటలు బూడిదవుతున్నాయి. జీరో దందా పేరుతో నడుస్తున్న అనధికార దళారీ వ్యవస్థ రైతులకు నిద్ర లేకుండా చేస్తోంది.

2 లో..

## యాదగిరిగుట్టలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల సందడి

(మొదటి పేజీ తరువాయి..)

భక్తుల సందడితో స్వామివారి ప్రత్యేక దర్శనానికి రెండు గంటలు, ధర్మదర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది.

కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. అనుబంధ ఆలయమైన పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం కూడా భక్తుల తో కిట్టకిట్ట లాడింది.కొండ కింద కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వ్రత మండపాలు,కార్తీక దీపారాధన ప్రదేశాలు రద్దీగా మారాయి. పౌర్ణమి సందర్భంగా ఉదయం 5 నుంచి 7 గంటల వరకు వ్రతాలు నిర్వహించారు.

బుధవారం సత్యనారాయణ స్వామి వ్రతాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వారి ఆదాయం లో భాగంగా బుధవారం 50,02,889. రూపాయలు వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

## కొనుగోళ్లకు కొత్త చిక్కులు

(మొదటి పేజీ తరువాయి..)

పత్తి అమ్మాలంటే కాపాస్ కిసాన్ యాప్ లో వివరాలను నమోదు చేసుకోవాలి. ఈ ప్రక్రియ పత్తి రైతులకు అనుకూలంగా లేకుండా పోయింది. ఒకవైపు ఈ యాప్ ద్వారా నష్టపోతున్న రైతులు మరోవైపు ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తామని కొత్త నిబంధనలు అమలు చేయడము రైతులను ఆందోళనకు గురిచేస్తుంది. మరోవైపు తేమ శాతం ఎక్కువగా ఉందని కొర్రీలు పెడుతుంటే ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒకవైపు కపాస్ కిసాన్ యాప్, తేమ నిబంధనలు, ఏడు క్వింటాళ్ల కొనుగోలు తదితర అంశాలు రైతులను బాధకు గురి చేస్తున్నాయి. ఎందుకు పత్తి సాగు చేసామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన నిబంధనలతో ఎక్కువ దిగుబడి పత్తి సాధించిన రైతులు దళారులను ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అవసరమైతే తక్కువ ధరకు కూడా దళారులకు అమ్మాల్సి వస్తుంది. వరుస వర్షాలతో తడిసి ముద్దయిన పత్తి ఇంతవరకు ఆరలేదు. ఇప్పుడిప్పుడే ఆరబెడుతున్నారు. ఈ క్రమంలోనే నిబంధనలు పత్తి రైతులను కోలుకో లేకుండా చేస్తున్నాయి. 8 నుంచి 12 శాతం తేమ ఉంటేనే పత్తి కొనుగోలు చేసేలా కేంద్ర ప్రభుత్వము మద్దతు ధర ప్రకటించింది. వర్షాలకు తేమశాతం 20 వరకు చేరింది. దీంతో పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తిని తీసుకోవడం లేదు. దిగుబడి నిబంధనలను ఎత్తివేడమే కాకుండా తేమశాతం పేరుతో చేస్తున్న కోతలను నిలిపివేయాలని పత్తి రైతులు డిమాండ్ చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 5,68,010 ఎకరాలలో, సూర్యాపేట జిల్లాలో 83,927 ఎకరాలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 13,193 ఎకరాలలో పత్తి సాగు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 7,65,130 ఎకరాలలో పత్తి సాగు చేపట్టారు. ప్రతి సంవత్సరం కష్టపడి పండించిన పత్తి తీరా చేతికొచ్చిన తర్వాత అమ్ముకోవాలంటే నానా అవస్థలు పడుతున్నారు. దిగుబడి పెరిగినా కూడా ఉపయోగం లేకుండా పోతుంది. సిసిఐ నిబంధనలు అధిక దిగుబడి సాధించిన రైతులకు శాపంగా తయారయ్యాయి. ఈ నిబంధనలను మిల్లర్లు కూడా ఒప్పుకోవడం లేదు. నిబంధనలన్నీ సడలించి మొత్తం మిల్లులో పత్తి జిన్నింగ్ అయ్యేలా చర్యలు తీసుకోకపోతే నేటి నుంచి పత్తి సేకరణ నిలిపివేస్తామని జిన్నింగ్ మిల్లర్ల సంఘం నాయకులు ప్రభుత్వానికి అల్టిమేట్ ఇచ్చారు. ఏడు క్వింటాళ్ల కొనుగోలు, తేమ శాతం, కిసాన్ యాప్ తదితర అంశాలను మిల్లర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మొత్తం బిల్లులు తెరవకపోతే కొనుగోలు నిలిపివేస్తామని జిన్నింగ్ మిల్లర్లు అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 23 పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

రాష్ట్రంలో ఇప్పటివరకు పదివేల మెట్రిక్ టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారు. నిబంధనల కారణంగా ఆశించిన స్థాయిలో సిసిఐ పత్తిని కొనుగోలు చేయలేకపోయింది. ఎల్ 1, ఎల్ 2 ఇలా మిల్లులకు పత్తి పంపేలా నిబంధనలు మార్చటాన్ని మిల్లర్లు అంగీకరించడం లేదు. ఈ సంవత్సరం పత్తి సాగు చేసిన రైతాంగం పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. తుఫానుకు భారీగా పత్తి నష్టం జరిగింది. పరిహారం మంజూరుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. పరిహారం అందజేస్తేనే ఇబ్బందులు తొలిగుతాయని రైతులు అంటున్నారు.

## నిద్రపోతున్న నిఘా

(మొదటి పేజీ తరువాయి..)



అధికార యంత్రాంగం నిద్రపోతుండగా, బ్రోకర్లు, మధ్యవర్తులు కుమ్మక్కై, పత్తి రైతులను పీడిస్తున్నారు.తేమ శాతం పరీక్ష పేరుతో రైతుల కష్టార్జిత పత్తిని తక్కువ రేటుతో కొంటున్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఆశించిన స్థాయిలో తూకాలు జరగకపోతే మధ్య దళారి వ్యాపారి చేతుల్లో రైతులు తీవ్రమైన దోపిడీకి గురవుతున్నారు. అధికార యంత్రాంగం చూసిచూడనట్లు వ్యవహరిస్తుండగా, బ్రోకర్లు, మధ్యదళారులు, వ్యాపారులు కుమ్మక్కై జీరో దందా పేరుతో కర్షకులను మోసం చేస్తున్నారు. వాస్తవంగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 7లక్షల 65వేల130 ఎకరాల్లో పత్తి పంటను రైతులు సేద్యం చేసినట్లు వ్యవసాయ శాఖ తయారుచేసిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి .అందులోయాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 1,13,193 ఎకరాలు ,సూర్యాపేట జిల్లాలో 83వేల927 ఎకరాలు ,నల్గొండ జిల్లాలో 5 లక్షల 68 వేల పది ఎకరాల్లో పత్తి పంటను సేద్యం చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి . వాస్తవంగా రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేయడానికి ఉమ్మడి జిల్లాలో 42 సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇది ఇలా ఉండగా కొనుగోళ్ల కేంద్రాల్లో తూకం యంత్రాలు తప్పుడు చూపుతో ఉండగా, ఒక్కొక్క క్వింటాల్‌కు 2 నుండి3 కిలోల వరకు తక్కువ తూకం వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తేమ శాతం పేరుతో మరింత నష్టపరుస్తున్నారు. రైతు తెచ్చిన పత్తి నాణ్యత బాగుండినా, తేమ ఎక్కువ అంటూ తక్కువ ధర కట్టడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది.దూది రైతులకు తప్పని దుఃఖంఅంటూ రైతులు వాపోతున్నారు. తాము ఏడాది పొడవునా శ్రమించి పండించిన పంటను మార్కెట్‌లో తూకం వేయగానే లాభం గాలిలో కలిసిపోతోందని చెబుతున్నారు.తేమ, ఇతర కారణాలను కుంటి సాకులుగా చూపుతూ అందిన కాడికి కుమ్ముడే కుమ్ముడు అనే సామెత ఇప్పుడు యదార్థంగా మారిపోయిందని రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.పంట కాలం ఉత్సవంగా ఉండాల్సిన వేళ, రైతుల జీవితాల్లో బాధే ప్రధాన స్వరంగా మారింది. నిఘా విభాగం నిద్రలేస్తే, ఈ దోపిడీకి కొంతమేర తగ్గుదల సంభవించవచ్చు అని కర్షకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### బ్రోకర్లు ,మధ్యవర్తుల కుమ్మక్కు..

బ్రోకర్లు, మార్కెట్ యార్డ్ కూలీలు, ప్రైవేట్ కొనుగోలుదారులు కలసి రైతులపై దోపిడీకి తెరలేపుతున్నారు. రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చే పత్తిని ఇక్కడ రేటు తక్కువఅంటూ తప్పుదారి పట్టించి, బయటకే తీసుకెళ్లించి తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఏళ్ల తరబడి పత్తి సాగు చేస్తున్నా ఈ స్థాయి దోపిడీ ఎప్పుడూ చూడలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కొక్క గింజను చుక్కల చెమటతో పండిస్తాం, కానీ మార్కెట్‌లో మాత్రం తూకం, తేమ, టోకరా అన్నీ మనకు వ్యతిరేకంగా మారాయని కర్షకులు కన్నీటి గళంతో పేర్కొంటున్నారు.

### అధికారుల నిద్ర లేస్తుందా?

వ్యవసాయ శాఖ, మార్కెట్ కమిటీ, సివిల్ సప్లైస్ అధికారులందరూ పర్యవేక్షణలో ఉన్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి వేరే కథ చెబుతోంది. నిఘా బృందాలు పేరుకే ఉన్నాయి,

అయితే ప్రాంగణంలో జరిగే ప్రతి అక్రమానికి మూగ సాక్షుల్లా మారుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.రైతు చినుకును బంగారంగా మలచే వ్యవసాయం ఈరోజు దోపిడీదారుల బలితీగ అయింది.

నిద్రపోతున్న నిఘా మేల్కొని చర్యలు తీసుకోకపోతే, పత్తి రైతులు మధ్య దళారి వ్యాపారుల చేతులు నిలువు దోపిడికి గురికావాల్సిన వాతావరణ క్షేత్రస్థాయిలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

## మైనర్ బాలికపై లైంగిక వేధింపులు

(మొదటి పేజీ తరువాయి..)

చెల్లెలు అయిన మైనర్ బాలికను పదేపదే వేధిస్తునాడు. ఆ వేధింపులు భరించలేక బాలిక తల్లికి వివరించడంతో, బాధితురాలి తల్లి మంగళవారం మోత్కూర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది.ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, బాలికను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉమెన్ ఆఫీసర్ సమక్షంలో బాధితురాలి స్టేట్మెంట్ రికార్డు చేశారు.నిందితుడు రాంపాక మహేందర్‌ను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకొని, రిమాండ్ కోసం చౌటుప్పల్ కోర్టుకు తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఇన్స్పెక్టర్ సీ. వెంకటేశ్వర్లు తెలిపారు.

## పోరు వీరుని చరిత్రకు అక్షర రూపం..!

**సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**హత్య రాజకీయాలతో ప్రజా పోరాటాలని ఆపలేరు......!**

**సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ......**

**కమ్యూనిస్టులపై నేటికీ కొనసాగుతున్న దాడులు నిర్బంధాలు......**

**రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

**ఉద్వేగబరితంగా సాగిన అమరజీవి బత్తుల భీష్మారావు 40వ వర్ధంతి పుస్తకావిష్కరణ సభ**

భద్రాచలం, ప్రభాతవార్త

ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బూడిద భూస్వామి పెట్టుబడి దారి దోపిడీ నుండి బలహీన వర్గ ప్రజలను రక్షి ంచేందుకు ఉద్యమ పాఠాలు నేర్పించి పోరాటాల బాటలో నడిపించి భద్రాచలం ఏజెన్సీలో విప్లవ పునాదులను నిర్మించిన బత్తుల భీష్మారావు పోరాట చరిత్రను ఆయన సతీమణి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు హైమావతి అక్షర రూపాన్ని ఇవ్వటం అభినందనీయమని సాహసోపేతంగా జీవించిన వారే వీరోచిత మరణం పొందుతారు అనటానికి బండారు చందర్రావు భీష్మారావ్ శ్యామల వెంకట్ రెడ్డి వంటి నాయకులే ప్రత్యక్ష నిదర్శనం అని సిపిఐ ఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. భీష్మ రావు 40వ వర్ధంతి సభ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ 1985 నవంబర్ 5న విప్లవం కోసం పనిచేసే భీష్మ రావు,చందర్రావుని అత్యంత కిరాతకంగా హత్య చేసి విప్లవానికి పుట్టిన వికృత శిశువులు అని పీపుల్స్ వారు మరోసారి రుజువు చేశారని తమ్మినేని విమర్శించారు. నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు నాయకులపై నిర్బంధాలు దాడులు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఇన్ని నిర్బంధాలు ఎదురైనా ఎంతమంది నాయకులను హతమార్చిన ఈ దేశానికి ప్రత్యాయం కమ్యూనిస్టులేనని అన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న మతోన్మాదానికి కమ్యూనిజం పరిష్కారం అని తమ్మినేని స్పష్టం చేశారు. అధికారం కోసం బిజెపి ఎంతకైనా దిగజారుతుంది అనటానికి ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను కొనుగోలు చేయడం నుండి చివరికి ఓటర్లను మాయం చేస్తే స్థితికి దిగజారారని బీహార్ లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో 64 లక్షల ఓట్లను చోరీ చేశారంటే బిజెపి రాజకీయ దిగజారుతనం ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. అధికారం కోసం కావలసిన అడ్డదారులన్నీ తొక్కే బిజెపిని నివారించేందుకే ఇండియా బ్లాక్ ని ఏర్పాటు చేశామని అన్నారు. అమరవీరుల పోరాట చరిత్రను అధ్యయనం చేస్తూ వారి త్యాగాలను స్మరించుకుంటూ పార్టీని అభివృద్ధి చేయడమే మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అని తమ్మినేని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### హత్యా రాజకీయాలతో ప్రజా పోరాటాలను ఆపలేరు......! : సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

80 దశకంలోనే అంటరానితనంపై భీష్మ రావు చందర్రావు వంటి కమ్యూనిస్టు నాయకులు ఉద్యమాలను నిర్మించాలని ఓపక్క బూర్జవ భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూనే గ్రామాలలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమ నిర్మించారని అటువంటి విప్లవ వీరులను అంతమొందించి విప్లవాని అణిచివేయాలనుకోవడం పగటి కలలేనని ఒక వీరుడు మరణిస్తే వందల మంది విప్లవకారులు పుట్టుకొస్తారని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. భీష్మ రావు వంటి విప్లవ నాయకుల చరిత్రలు ఈ నేటి తరం యువతకు తెలుసుకునేందుకు పుస్తక రూపంలో వారి చరిత్రను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో మతోన్మాద శక్తులను విస్తరించకుండా నివారించేందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సిపిఎం మద్దతు ఇచ్చిందని అన్నారు. దేశ ప్రజల మధ్య చిచ్చులు పెట్టి మత రంగులు పూసి కుల మతాల మధ్య విభేదాలు సృష్టించి అధికారం నిలుపుకోవాలని బిజెపి చూస్తుందని అటువంటి బిజెపి ఎత్తుగడలకు కమ్యూనిస్టులే ప్రతినియమని ప్రజా పోరాటాల ద్వారానే బిజెపిని నివారించాలని కోరారు.

# మట్టపల్లి కి పోటెత్తిన భక్తులు

మఠంపల్లి. నవంబర్ 05 ప్రభాతవార్త.



కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోని శివాలయం మండల వ్యాప్తంగా ఉన్న శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం మూడు గంటల నుండే భక్తులు పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు ఉదయాన్నే కృష్ణా నదిలో పుణ్య స్నానాలు అనంతరం దీపారాధన కార్యక్రమంలో వేలాదిగా మహిళలు పాల్గొన్నారు. మండలంలోని పెదవీడు వరదాపురం యాతవాకిళ్ళ రఘునాధపాలెం గుల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం శ్రీ కంఠమహేశ్వర



స్వామి ఆలయం కనకదుర్గ అమ్మవారి దేవాలయం రామాలయం వేణుగోపాలస్వామి ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని దీపారాధన కార్యక్రమం అనంతరం ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు ఆలయ పాలకవర్గం వారు ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు సాయంత్రం 9 గంటల వరకు ఆలయాలకు భక్తులు పోటెత్తారు కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను కనుల పండుగ నిర్వహించారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాలలో మట్టపల్లి ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయకుమార్ సోమయాజుల సూర్యనారాయణ మూర్తి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# విద్యుత్ఘాతం తో వ్యక్తి మృతి

హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్ 05, ప్రభాతవార్త:






సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో వాటర్ మోటార్ ను ఆపరేట్ చేస్తుండగా వ్యక్తి మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేపలసింగారము గ్రామానికి చెందిన రాసమళ్ల కృష్ణ (40 ) హుజూర్ నగర్ లోని యాదవ బజార్ లో నివసిస్తూ పట్టణంలోని ఐజల్ వాటర్ ప్లాంట్ లో నీటి సరఫరా చేసే ఆటో నడుపుతున్నాడు .ఈ క్రమములో పట్టణంలోని ముత్యాలమ్మ బజార్ లో కిరాణా షాపులో ని వాటర్ ట్యాంక్ కి కరంటు మోటార్ తో నీళ్ళు నింపే క్రమంలో ప్రమాదవశాత్తు మోటార్ వద్ద కరెంటు షాక్ కు గురై క్రిందపడిపోయాడు . అక్కడే ఉన్న స్థానికులు ఓ వైపు సీపీఆర్ చేస్తూ నే 108 అంబులెన్సు కు సమాచారమిచ్చి ఏరియా ఆసుపత్రికి తరలించారు . కృష్ణ ను పరిశీలించిన డాక్టర్ లు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు .మృతిని భార్య రాసమళ్ల సునీత ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ మోహన్ బాబు తెలిపారు

# సాగర్ ఎడమ కాలువ లో కొట్టుకు వచ్చిన దేవత విగ్రహాలు

గరిడేపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త :





సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని మర్రికుంట సాగర్ ఎడమ కాలువ వద్ద ఇటీవల రెండు దేవత మూర్తులు నీటిలో బయటకు రావడంతో స్థానిక గ్రామస్తుల్లో ఆసక్తి చెలరేగింది. కాలువలో ప్రవహిస్తున్న నీటితో కొట్టుకు వచ్చినట్లు భావిస్తున్న ఈ విగ్రహాలు అమ్మవారికి చెందినవిగా కనిపిస్తున్నాయి. విగ్రహాలు కనిపించడంతో సమీపంలోని అయ్యప్ప స్వాములు, భక్తులు కలిసి వాటిని జాగ్రత్తగా బయటకు తీసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. అయితే ఈ విగ్రహాలు ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు ఎలా ఉంచారు అన్నది స్పష్టత కలగాల్సి ఉంది. గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం కాలువ పైప్రాంతంలోని ఏదైనా దేవాలయం పునర్నిర్మాణం లేదా నీటి ప్రవాహం కారణంగా విగ్రహాలు ఇక్కడికి చేరి ఉండవచ్చని భావన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు ఈ ఘటనను ఆధ్యాత్మిక సంయోగంగా భావిస్తున్నారు. సంబంధిత శాఖలు మరియు అధికారులు విగ్రహాల మూలాన్ని కనుగొనడానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వార్తకు స్పందన

## పౌరసరఫరాల జిల్లా యంత్రాంగం.

గోవిందరావుపేట ప్రభాతవార్త.

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆదేశాల మేరకు,మండలంలో ఆహార భద్రత కూపన్ల దందా అన్న శీర్షికన ఈనెల మంగళవారం నాలుగో తేదీన వార్త పత్రిక లో ప్రచురించగా జిల్లా పౌరసరఫరాల అధికారులు వెంటనే స్పందించారు. ములుగు జిల్లా డి.టి.సి.ఎస్.లు రామ్ చందర్, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న రేషన్ షాపులను పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహించారు. పసర రాంపూర్ లో ఉన్న రేషన్ షాప్ ని తనిఖీ నిర్వహించే సమయంలో వార్త ప్రతినిధితో తనిఖీని ఉద్దేశించి అధికారులు మాట్లాడారు.రేషన్ షాపులలో ఆహార భద్రత కూపన్లు ఇచ్చినటువంటి రేషన్ షాపులలో, పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహిస్తున్నామని అన్నారు. రేషన్ షాప్ డీలర్లు తనిఖీల్లో భాగంగా కూపన్లు ఆధారాలు దొరుకుతే ఆ రేషన్ షాప్ ని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఆహార భద్రత కూపన్లు మండలానికి ఎక్కడ నుంచి వచ్చాయి. ఎవరి ద్వారా ఈ మండలానికి వచ్చాయి. విచారణ చేపడుతున్నామని పౌరసరపరాల అధికారులు రామచందర్, విజయ్ కుమార్ తెలిపారు.

# శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి కార్తీక శోభ

### పోటెత్తిన భక్తజనం

### ప్రత్యేక అలంకరణలో స్వామివారి దర్శనం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 5:** మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తజనం పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆనంద్ శర్మ బృందం మణికంఠ స్వామికి మరియు శివునికి పంచా మృతాలతో విశేష పూజా ద్రవ్యాలతో అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మించినటువంటి శ్రీ ధర్మశాస్త అయ్యప్ప దేవాలయం కావడంతో ఆనందోత్స వాలతో ప్రప్రథమంగా సుమారు వందమందిమంది స్వాములు మాలాధారణ దీక్షలు తీసు కున్నారు. ఈ సందర్భంగా స్వామివారి నామస్మరణ, శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు.అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాల ధారణ ధరించే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొలుసాని గౌరీ శంకర్ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్ కోశాధికారి పర్వతాల లాలయ్య ప్రధాన కార్యదర్శి బోడ సత్యం ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి. శ్రీనివాసరెడ్డి.

మంగపేట నవంబర్ 5, ప్రభాత వార్త.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని ప్రైవేట్ వ్యారులకు అమ్మి మోసపోవద్దని సెంటర్ నిర్వాహకులు అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగపేట మండలంలోని కమలాపురం గ్రామ లో బుధవారం ధాన్యం కొనుగోలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎ గ్రేడ్ ధాన్యానికి రూపాయలు 2389, గ్రేడ్ సీ ధాన్యానికి రూపాయలు2369, మద్దతు ధర .పొందాలన్నారు. మండలంలోని కమలాపురంలో ఎంసీఎస్ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు .ఆరుగాలం కష్టపడి వరి పండించిన రైతులను అకాల వర్షాలు నష్టం కలిగిస్తున్నాయని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన వరి ధాన్యంను అకాల వర్షాల బారి నుంచి కాపాడుకోవడానికి నిర్వాహకులు, రైతులకు టార్పాలిన్ కవర్లలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు పాటిబండ్ల హనుమంతరావు, పంజాల శేఖర్, ఎల్లంకి రాజేష్, గంగుల శ్రీనివాస్,గూడెల్లి సత్యం, గడ్డం రమేష్, విరగని సాంబయ్య, చిలకపాటి బలరాం, పంజాల సత్యం, డీజే.రాజేష్, సుధాకర్, ఒరుగంటి పిచ్చయ్య, పోపూరి వెంకటేశ్వరరావు, గొట్టాల కుమారస్వామి, వీరగాని సత్యం, మేడిద నాగరాజు పాల్గొన్నారు.



# దేవాలయానికి సౌండ్ బాక్స్ అందజేత

హుజూర్ నగర్ రూరల్ , నవంబర్ 05, ప్రభాతవార్త:



మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన శ్రీ రామాంజనేయ నాట్య భజన మండలి బృందానికి గ్రామానికి చెందిన యువ నాయకుడు యరగాని నాగరాజు సౌండ్ బాక్స్ బుధవారం అందజేసారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తమ పాటలు,భజనల ద్వారా ప్రజలను అలరిస్తూ సమాజం లో గుర్తింపు పొందుతూ,గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్న శ్రీ రామాంజనేయ నాట్య భజనా మండలి వెన్నంటి ఉంటూ ప్రోత్సా హ కంగా ఉంటూ మండలి అభివృద్ధికి అన్నీ రకాల సహాయ సహ కారాలు అందిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో రామాంజనేయ భజన బృందం సభ్యులు చిమట సైదులు,యరగాని గోపాలం, మాడుగుల లింగయ్య,తుమ్మల మట్టపల్లి,ఆవుల చంద్రయ్య, మాడుగుల చిన మల్లయ్య, అద్దంకి శ్రీనివాస్ మహిళ బృంద సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# దేదీప్యమానంగా రామప్పలో కార్తీక పౌర్ణమి శోభ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా పాలంపేట గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు ఉదయం ఐదు గంటల నుండే దేవాలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు పూజారులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు శ్రీ రామలింగేశ్వర స్వామికి వేదమంత్రాలతో అభిషేకములు అర్చనలు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు కనువిందు చేశారు. శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తులు శివనామ స్మరణలతో దేవాలయం మారు మ్రోగింది. శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి భక్తులు తీసుకువచ్చిన పంచామృతములతో పూలు పండ్లు వివిధ రకాలైన పూజా ద్రవ్యములతో పూజలు చేసి పూజారులు శివలింగాన్ని కనువిందు చేసేలా అలంకరించారు. దేదీప్యమానంగా వెలుగొందిన శ్రీ రామలింగేశ్వర స్వామిని తనివి తీరా చూసిన భక్తులు పులకరించిపోయారు

## 11వ జోనల్ మీట్ నిర్వహణకు అంతా సిద్ధం

ఏర్పాట్లను పరిశీలించిన డిసిఓ పద్మ ఈనెల 6 నుంచి 8 వరకు జోనల్ మీట్ నిర్వహణ

*నడిగూడెం, నవంబర్ 5, ప్రభాతవార్త*

:స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈనెల 6 నుంచి 8 వరకు ఈ మీట్ నిర్వహించనున్నారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాలోని 9 గురుకుల పాఠశాలల విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొంటారు. ఆయా పాఠశాలల నుండి 765 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటున్నారు. నడిగూడెం, మఠంపల్లి, నిడమనూరు, కొండమల్లేపల్లి, నకిరేకల్, జీవి గూడెం, డిండి, కట్టంగూర్, సూర్యాపేట గురుకుల పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటారు. బుధవారం డి సి ఓ సిహెచ్ పద్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఆట స్థలాన్ని చూశారు. విద్యార్థులు ఆయా పాఠశాలల నుండి



నడిగూడెం చేరుకున్నారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, గురుకుల విద్యాలయాల సంస్థ ఉన్నత అధికారులు క్రీడల ప్రారంభోత్సవానికి హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయి మందిరంలో వార్షికోత్సవ వేడుకలు

*నడిగూడెం, నవంబర్ 5, ప్రభాతవార్త:*

నడిగూడెం శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో 24 వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పంచామృతాలు ఫల రసాలతో బాబా వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం పుష్పాలంకరణ దాతలకు సత్కారం నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. కోరిన కోరికలు తీరాలని బాబా వారిని ప్రార్థించారు. ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. సాయి సేవా



సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎం వి రమణ రావు మహేష్ గజీ అప్పారావు దివ్యల శ్రీనివాసరావు, ఉపేందర్, దయాకర్, ఎల్ బాలాజీ నాయక్, వందనపు సూర్యప్రకాశరావు కృష్ణమూర్తి మోహన్రావు గుండు విజయ రామారావు మందిర పూజారి రాజశేఖర్ శర్మ ఉషారాణి ఉష విజయ తదితరులు పాల్గొన్నారు. మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

*నడిగూడెం, నవంబర్ 5, ప్రభాతవార్త*

:గ్రామ పంచాయతీ కార్మికులపై దాడి అప్రాజస్వామికమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామంలో వీధి కుక్కల నివారణ కార్యక్రమంలో విధినిర్వహణలో నిమ్మగ్రమైన గ్రామ పంచాయతీ సిబ్బందిపై పలువురు దాడికి పాల్పడ్డారు. దాడికి గురైన కార్మికులు చిమట నాగరాజు సుభాని, దున్న భూమేష్, వెంకటమ్మ, ఉపేంద్ర లను పరామర్శించారు. దాడి చేసిన వారిని శిక్షి ంచాలని, భవిష్యత్తులో పంచాయతీ కార్మికులపై దాడులు పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక యస్ఐని కోరారు. అనంతరం వెంకటేశ్వర్లు పాత్రికేయులతో మాట్లాడుతూ కార్మికుల పక్షాన సిఐటియు నిరంతరం పనిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికులపై ఎవరు దాడి చేసినా



సహించేది లేదని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సోమపంగు రాధాకృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, మధుసూదన్, అన్వర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.

## రహదారికి ఇరువైపుల కంప చెట్లు తొలగింపు

*నడిగూడెం, నవంబర్ 5, ప్రభాతవార్త:*



మండలంలోని బృందావనపురం గ్రామం నుండి నడిగూడెం వరకు రహదారికి ఇరువైపులా గుబురుగా కంపచెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. బొలెరో, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో బుధవారం కంపచెట్ల తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ కలుగుతున్న ఇబ్బందిని గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కంప చెట్లను తొలగించటం అభినందనీయమని అన్నారు. ఆటో వర్కర్స్, బోలోరో యూనియన్ నాయకులను అభినందించారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బులోరా వర్కర్స్ ఆటో వర్కర్స్ నాయకులు కొరట్ల శ్రీనివాసు మాజీ వైస్ ఎంపీపీ గుండు నవీన్ తుమ్మల వెంకటేశ్వర్లు కాసాని తిరపయ్య తుమ్మల అనిల్ ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా డోక్రా సంఘాల జిల్లా అధ్యక్షురాలు ఖమ్మంపాటి సరిత చైతన్య గారు మరియు సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సింగిల్ విండో చైర్మన్ పుట్ట రమేష్ మాజీ సర్పంచ్ అనంత్ ఆంజనేయులు పుట్టా చంద్రయ్య గారు బొడ్డు గోవర్ధన్ కొండా భీమయ్య కాసాని లక్ష్మీ మ్రకాంత్, సైదులు, చిరంజీవి, సత్యం, వీరయ్య, మహేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి



*కోదాడ, నవంబర్ 5, ప్రభాతవార్త*

:కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యావత్ కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట నారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సీఐటీయూ కోదాడ పట్టణ 4 వ మహాసభలో పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని దెబ్బతీసేందుకు పార్లమెంట్లో ఈ చట్టాన్ని అమలు చేశారని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయక పోగ దొడ్డిదారిన కార్మికులకు నష్టం చేస్తుందని, కనీస వేతన చట్టాన్ని అమలు కోసం రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికులు ఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాటాలు చేస్తుందని, పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. చిత్తలూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిఐటియు కోదాడ పట్టణ కన్వీనర్ ఎం ముత్యాలు, కోటగిరి భాస్కర్, నారదాసు శ్రీనివాస్, షేక్ జానీ, ఇటికాల శేషయ్య, రాముడు,, రామారావు, వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు, వీరయ్య, పంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం


*నడిగూడెం, నవంబర్ 5, ప్రభాతవార్త:*



నడిగూడెం శ్రీ కోదండరామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మా ణానికి కీర్తిశేషులు శంభుని సత్యనారాయణ శర్మ జ్ఞాపకార్థం ఆయన భార్య శంభుని దుర్గాబాయి, కుమారులు శంభుని వెంకటప్రసాద్, నరసింహమూర్తి, శ్రీనివాస్ దంపతులు రూ. 30,116 విరాళంగా బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయ కమిటీ సభ్యులు భవిరిశెట్టి వెంకటరత్నం, కె వి ఎస్ ఎన్ గుప్తా, వందనపు సూర్యప్రకాశరావు, వందనపు మోహన్ రావు, చంద్రమోహన్, వందనపు దయాకర్, గజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వెండి మారేడు దళాల హారంబహూకరణ

*నడిగూడెం, నవంబర్ 5, ప్రభాతవార్త:*



నడిగూడెం సాయిబాబాకు నడిగూడెం గ్రామానికి చెందిన గజ్జి శంకర్ సంధ్యారాణి గజ్జి అప్పారావు కళ్యాణి దంపతులు బుధవారం సాయిబాబాకు వెండి మారేడు దళాల హారాన్ని బహుకరించారు. 20వేల రూ పాయల విలువైన వెండి హారాన్ని అందజేసిన దాతలను సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎం వి రమణ రావు, మహేష్, మందిర పూజారి రాజశేఖర్ శర్మ కమిటీ సభ్యులు దివ్యల శ్రీనివాసరావు, వందనపు సూర్య ప్రకాష్ రావు వందనపు దయాకర్ కృష్ణమూర్తి , బొల్లం శ్రీనివాస్ విజయ రామారావు, నకిరికంటి కిషోర్ , విజయ ఉషారాణి, ఉష తదితరులు అభినందించారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*నడిగూడెం, నవంబర్ 5, ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించారు. వేకువ జామున తలంటు స్నానాలు ఆచరించి ఆలయాలను సందర్శించారు. శివాలయాల్లో పెద్ద ఎత్తున అభిషేకాలను నిర్వహించారు. పరమేశ్వరుడు అభిషేక ప్రియుడు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అభిషేకాల్లో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. నడిగూడెం, రామాపురం, సిరిపురం, వల్లపురం, శ్రీరంగాపురం, రత్నవరం, చాకిరాల తదితర గ్రామాలలో శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఉపవాస దీక్షలను ఆచరించారు. శుభాలు కలగాలని భగవంతుని వేడుకున్నారు. పలు దేవాలయాలను జ్వాలా తోరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో జ్వాలా తోరణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## పంట నష్టం పై బిజెపి క్షేత్రస్థాయి పరిశీలన.

త్రిపురారం, నవంబర్ 5. ప్రభాతవార్త:.



మొంథా తుఫాన్ ప్రభావంతో వరి పంట నేలకొరకడంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షులు రెమడాల రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో నేలకొరిగిన పంట పొలాలను ఆయన ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే నష్టపరిహారం అందించాలని, మహిళలు రైతుల ధాన్యం కొనుగోళ్లలో బహిరంగ మార్కెట్ కు తగ్గకుండా ఎలాంటి పేఛీ లు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఇన్పుట్ సబ్సిడీలు అందించి రైతులని ఆదుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అధికారుల పర్యవేక్షణ కొరవడిందని అధికారులు రైతులను ఆదుకునేందుకు వరి కోత యంత్రాల ధరల స్థిరీకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు మేకల మధు, యువ మోర్చా అధ్యక్షులు మామిడి మహేష్, శక్తి కేంద్రం ఇంచార్జి రామకృష్ణ, నాయకులు మహేష్,రమేష్ తదితరులున్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

త్రిపురారం, నవంబర్ 5. ప్రభాత వార్త:.



కార్తీక మాసంలో నిర్వహించుకునే సంప్రదాయబద్ధమైన పూజలతో పాటు బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను మండల కేంద్రంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయముతో పాటు కామారెడ్డి గూడెం, నీలాయిగూడెం, బొర్రాయిపాలెం తదితర గ్రామాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వేకువజామునే తలంటు స్నానమాచరించి శైవ క్షేత్రాలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు శివనామస్మరణతో మారుమ్రో గాయి. శివ మాలాధారణ స్వాములతో పాటు భక్తులు సంప్రదాయమైన దుస్తులతో కుటుంబ సభ్యులతో కలిసి శివాలయాలను సందర్శించి శివపార్వతుల కు ప్రత్యేకంగా అభిషేకాలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. శివుడికి మహా ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో నిష్టతో చేసే సత్ఫలితాలు ఇచ్చి తమ కుటుంబము ఆయురారోగ్యాలు సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో లోకేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అభిషేక పూజలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని ఝాన్సీ రోడ్ గల మోచి సంఘ భవన నిర్మాణ అభివృద్ధి పనులను జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ఏ పార్లమెంట్ సిగ్మెంట్లోని అభివృద్ధి పనులు చేస్తున్నారని నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధి లో భాగంగా కోరుట్ల మోర్చి సంఘానికి మూడు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సంఘానికి మూడు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఎంపీ ధర్మపురి అరవింద్ కు మోచి సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తూరి లక్షీ ్మనారాయణ, ఓబిసి మొర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఎర్ర రాజేందర్, గిన్నెల శ్రీకాంత్, మేకల గణేష్, రాగం శెట్టి సాయి, మోచి సంగం అధ్యక్షులు రాచర్ల నారాయణ, కార్యదర్శి కొల్లేరు రాజేందర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు

## తైక్వాం డో జాతీయ స్థాయి పోటీలకు ఆల్ఫా విద్యార్థి ఎంపిక

త్రిపురారం,నవంబర్ 5. ప్రభాతవార్త:.




అండర్ 17 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ రాష్ట్రస్థాయి తై క్వాండో క్రీడల్లో అండర్ 17 విభాగంలో స్థానిక ప్రముఖ విద్యా సంస్థ ఆల్ఫా పాఠశాల చెందిన ఎండి సమీర్ ఖాన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎంఎ సలీం తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తై క్వాండో కోచ్ యూను స్ కమ ల్ ప్రత్యేక పర్యవేక్షణలో తీసుకున్న శిక్షణలో సమీర్ ఖాన్ రాష్ట్రస్థాయిలో వివిధ జిల్లాల నుండి వచ్చిన యువ క్రీడాకారుల సమక్షంలో నల్లగొండ జిల్లా కీర్తి పతాకాన్ని ఎగరవేశాడన్నారు. ఆ క్రీడల్లో అతనికి ఉన్న అభిరుచిని గుర్తించిన తల్లిదండ్రుల ఆశీర్వాదం, ప్రోత్సాహం తో పాటు సహాయ శిక్షకులు నసీరుద్దీన్, ఉపాధ్యాయ బృందం ప్రోత్సవాలనే అతడు ఈ ఘనత సాధించారన్నారు. అద్భుత ప్రదర్శనతో బంగారు పతకం సాధించిన సమీర్ అరుణాచల్ ప్రదేశ్ లో జరిగే జాతీయస్థాయి ఆటలకు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడంలో తాము ముందుంటామని అందుకు తల్లిదండ్రుల సహకారం కూడా అందిస్తున్నారన్నారు. ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి విమల చేతుల మీదుగా వెడల్ పురస్కారాన్ని అందుకున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో పాఠశాల పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసిన విజేతను స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్లు ఖయ్యూమ్, సోహెల్ తదితరులు ఆయనను అభినందించారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

నిడమనూరు ప్రభాతవార్త నవంబర్5

కార్తీక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండలంలోని



నిడమనూర్, శాఖాపురం వేంపాడు శివాలయాల్లో శాఖాపురం 108 అడుగుల సాయి మందిరంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా 365 దీపాలను వెలిగించి భక్తులు తమ తమ కోర్కెలను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు ఆయా ఆలయాలలో భక్తుల తోటి ఆయా ఆలయాలు కిక్కిరిసి పోయాయి. ఆయా ఆలయాలలో అర్చనలు, అభిషేకాలు, వ్రతాలు, కార్తీకదీపం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు సాయి మందిరంలో మహా అన్నదానం నిర్వహించారు. అన్నదానానికి అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తురాలు చేకూరి వరూధిని, కట్టా నరసింహారావు, పద్మ, చేకూరి సూర్యనారాయణ, శివ, సతీష్, వంశీ చరణ్ , సాయి భక్తులు, శివ భక్తులు మండలంలోని వివిధ గ్రామాల భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నాగార్జున సాగర్ వార్త

## ఘనంగా కార్తీక పౌర్ణమి

హాలియా, ప్రభాతవార్త,నవంబర్ 5:



కార్తీక పౌర్ణమి స్వామి హాలియా మున్సిపాలిటీ, అనుమల మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు తెల్లవారుజాము నుంచి హాలియా పేరూరు శివాలయంలో నది స్థానాలు చేసి కార్తిక దీపారాధన, సామూహిక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నదిలో దీపాలను వదిలి ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హాలియా శివాలయం అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, పేరూరు ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, బందిల సైదులు, అంకి శెట్టి రమేష్, పిల్లి తిరుపతయ్య, కాకునూరి నారాయణ, మేడిపల్లి మోహన్ రావు, పాల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, తన్నీరు పుల్లయ్య, మాధవరం నరేంద్రరావు, ఎడవల్లి సునీత రాంబాబు, చిన్నబోయిన శ్రీనివాస్, దుండిగల నరసింహ, కొండోజు సైదా చారి, జానపాటి నాగరాజు, పుట్టా శ్రీనివాస్, చింతలచెరువు శీను, సాయి, అర్చకులు వినోద్ శర్మ, ఫణి శర్మ ,గోవర్ధన రాఘవాచార్యులు, అయ్యప్ప, ఆంజనేయ, శివ స్వాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 5:



క్రీడాకారులు పోటీలలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. బుధవారం అనుముల మండలం మదారి గూడెం గ్రామంలో తుళ్ల పాపయ్య జ్ఞాపకార్థం 70వ నల్గొండ జిల్లా జూనియర్ కబడ్డీ బాలబాలికల ఎంపిక పోటీలలో పాల్గొని మాట్లాడారు. క్రీడల ద్వారా యువకుల్లో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. క్రీడల ద్వారా వ్యక్తుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని నేటి ఓటమి రేపటి గెలుపుకు పునాది అని అన్నారు. అనంతరం ఆన్లైన్ బెట్టింగ్ మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాల గురించి యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చందంపేట ఎస్సై లోకేష్ యాదవ్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ముచ్చెర్ల ఏడుకొండలు, జిల్లా అధ్యక్షులు భూలోకరావు, జిల్లా కార్యదర్శి కర్తయ్య, డొమినిక్, చంద్రయ్య, వీరా సింగ్, నిరంజన్, అమిర్ అలీ, తూళ్ళ ఉదయరాజు, అన్వర్, సత్యనారాయణ, పీఈటీలు ఎల్లయ్య, రాంబాబు, లెనిన్, రమేష్, తస్లిం, సైదులు, శీను, నరేష్, చంద్రశేఖర్, రవి, లక్ష ్మణ్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గరుడ సేవ


**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గరుడసేవ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహచారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ఊరేగించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడిక రాములు, చిలువేరు విజయకుమార్, చిట్యాల పద్మ, ఆలయ ఈవో ఎం విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు

**గట్టుప్పల్ 5 నవంబర్, ప్రభాతవార్త:**

గట్టుప్పల్ మండల కేంద్రంలో, పెరేటిపల్లి గ్రామంలో భారత ప్రజాతంత్ర యోజన సమాఖ్య 46వ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బెకుమట్ల కృష్ణ గ్రామ కార్యదర్శి మలిగి శివ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ 1980లో స్థాపించబడిన డివైఎఫ్ఐ అందరికీ విద్య ఉపాధి అనే నినాదంతో నిరంతరం యువత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు దేశవ్యాప్తంగా కోట్లాది సభ్యత్వంతో విభజన హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంస్థ డివైఎఫ్ఐ అని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాల సాధనలో డివైఎఫ్ఐ కృషి చేస్తుందని యువత నిర్మాణం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కనీసం అధికారులు అయినా స్పందించడం లేదని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. యువకులు గ్రామాభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని అధికారులను ప్రశ్నించే ధైర్యం పెంపొందించుకోవాలని అన్నారు. గట్టుప్పల్లి మండల అభివృద్ధిని ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చేపట్టాలని యువతకు క్రీడా సామాగ్రి అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ఇచ్చిన రెండు కోట్ల ఉద్యోగాల హామీ నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పథకాలు పేదలకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల డివైఎఫ్ఐ యువత ప్రజల హక్కుల కోసం మరింతగా పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పసుపుల ఏడుకొండలు, సిఐటియు మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్, రైతు సంఘం మండల అధ్యక్షులు మూసుకు బుచ్చిరెడ్డి ,నాయకులు శ్రవణ్ ,కిరణ్, గిరి ,వెంకటేష్ ,నిఖిల్, రాములు,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు






# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

భక్తిశ్రద్ధల మధ్య కార్తీక పౌర్ణమి



**కొండమల్లేపల్లి, 5 నవంబర్, ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ఉన్న శివాలయాలలో భక్తులు శివనామ స్మరణతో బుధవారం భక్తిశ్రద్ధల మధ్య కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు తెల్లవారుజామునే ఆలయాలకు తరలివచ్చి శివునికి అభిషేకాలు దీపారాధనలో చేసి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులు తెచ్చిన పండ్లు పూలు పంచామృతాలను పురోహితులు శివునికి సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, గౌరవ సలహాదారు నీలా లక్ష్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు ,పురోహితులు పాల గణపతి శర్మ, పాల సదాశివశర్మ, దేరం జయప్రకాష్ శర్మ, ఘంటసాల శివప్రసాద్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంచారామ దేవదర్శనాలు

**చండూరు, 5 నవంబర్, ప్రభాతవార్త:**

కార్తీక మాసం సందర్భంగా నల్లగొండ డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు ఆర్టీసీ అధికారులు. ఈ మాసంలో పంచారామాలు దైవదర్శనానికి వెళ్లే వాళ్లకు ప్రతి ఆదివారం నల్లగొండ డిపో నుండి రాత్రి 7 గంటలకు బస్సు సౌకర్యం ఉన్నదని తెలిపారు. ఆదివారం ఏడు గంటలకు బయలుదేరి తిరిగి మంగళవారం తెల్లవారుజామున నల్లగొండ బస్టాండ్ కు చేరుకుంటారని తెలిపారు పంచారామాలు అమరావతి అమరలింగేశ్వర స్వామి, సోమారామం భీమవరం శ్రీ సోమేశ్వర స్వామి, శిరారామ పాలకొల్లు క్షీర లింగేశ్వర స్వామి, కుమార రామ సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామి ప్రదేశాలకు నల్లగొండ డిపో వారు బస్సులను ఏర్పాటు చేశారు ఈ బస్సు చార్జీలకు పెద్దలకు 2000 రూపాయలు, పిల్లలకు రు.1300 ఉంటుందని తెలిపారు అదేవిధంగా ప్రతి నెల పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షిణ కొరకు నల్లగొండ డిపో నందు ఆర్టీసీ బస్సులో నడపబడుతాయని ఏ గ్రామంలోనైనా ఏ ఊరిలోనైనా 40 మందికి పైన ఉన్నట్లయితే బస్సు రావడం జరుగుతుందని అన్నారు శబరిమల భక్తులకు శబరిమల యాత్రకు ఆర్టీసీ బస్సులు అద్దెకి ఇవ్వబడతాయని నల్లగొండ ఆర్టిసి డిపో మేనేజర్ తెలిపారు. వివరాల కోసం ఫోన్ నెంబర్లు 9160360707, 9959844918, 9959226305 సంప్రదించాలని వారు కోరారు.

# సుంకరి బిక్షం గౌడ్ కు ఘన సన్మానం

**కట్టంగూర్, నవంబర్ 5, ప్రభాతవార్త,**



పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సుంకరి బిక్షం గౌడ్ ని గౌడ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా కమిటీ శాలువా, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమానికి గోపా జిల్లా అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన పి ఆర్ టి యు టి ఎస్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడం అత్యంత గొప్ప విషయంగా అంతటి స్థానాన్ని తన స్వయంకృషి పట్టుదల ఉపాధ్యాయుల పట్ల చిత్తశుద్ధితో . సాధించిన సుంకర్ భిక్షం గౌడ్ మనందరికీ ఆదర్శ ప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి పొలగోని వెంకటేశ్వర్లు గౌడ్, టౌన్ అధ్యక్షుడు బోయపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్, వట్టికూటి గురుమూర్తి గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకూరి యాదగిరి గౌడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు పంతంగి కరుణాకర్ గౌడ్, సభ్యులు పెద్ది రమేష్ గౌడ్, వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, నమ్మేటి తిరుమలేష్ గౌడ్, అబ్బగోని నాగయ్య గౌడ్, మొక్క పరుశరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఏ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా కార్తిక పౌర్ణమి వేడుకలు


శివనామ స్మరణంతో మార్మోగిన శివాలయాలు



**పెద్ద అడిశర్లపల్లి,నవంబర్ 5, ప్రభాతవార్త:** కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా మహా పర్వదినమైన కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని పీఏ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పౌర్ణమి వేడుకలను తేరా నరసింహారెడ్డి,బోల్లిగోర్ల కొండలు యాదవ్ గురుస్వాములు అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి శివయ్య గురుస్వామి, రమేష్ గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా భక్తులు, అయ్యప్ప, ఆంజనేయ స్వాములు పరమశివుడికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, బిల్వార్చన, నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. కార్తిక పౌర్ణమి రోజున అత్యంత విశిష్టమైన రోజుగా భావించి భక్తులు పూజలు నోములు నిర్వహించారు. ఈ రోజు ఉదయాన్నే నదులు కాలువలు బావి వద్ద లేదా ఇంట్లో చల్లటి స్నానం చేసి తులసి కోట, నేతి దీపాలు కొందరు ఉసిరి దీపాలు వెలిగించారు. బోళా శంకరుని శ్రీమహావిష్ణుని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. చాలామంది కార్తీక పురాణం చదువుతారు.కార్తీక మాసం అంతా హరహర మహాదేవ శంభో శంకర అంటూ పరమేశ్వరుని నామ స్మరణంతో ఆలయాలు మారుమోగినవి, భక్తులు ఆలయ ప్రాంగణంలో 365 ఒత్తులతో దీపారాధన చేసి పరమేశ్వరుని కొలిచి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు ,భక్తులు రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళ పూజలు, లక్ష పత్రి పూజ, అమ్మవారికి లక్ష కుంకుమార్చన ప్రత్యేక పూజలు, వ్రతాలతో ప్రముఖ శివుని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి,

# గుర్తుతెలియని వాహనం ఢీకొని గేదె మృతి

**తుర్కపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త,**



గుర్తుతెలియని వాహనం ఢీకొని బర్రె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో జరిగినది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొండాపురం గ్రామానికి చెందిన మద్దూరి పాండు తుర్కపల్లి మండల కేంద్రంలో ఒక రైతు వద్ద బర్రెను కొనుగోలు చేసుకుని తమ గ్రామానికి తీసుకు వెళ్తున్న సమయంలో వాసాల మర్రి గ్రామ పరిధిలోని ఎన్హెచ్ 161 ఏ ఏ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో బర్రె అక్కడికక్కడే మృతి చెందింది.

# దుర్గామాత ఆలయంలో అన్న ప్రసాద వితరణ

**కొండమల్లేపల్లి, 5 నవంబర్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో దుర్గ నగర్ లో కొలువుదీరిన శ్రీ ఆంజనేయస్వామి దుర్గామాత ఆలయంలో దుర్గామాత ,శివదీక్ష, హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములందరికీ స్థానిక వస్త్రుల శ్రీను లక్ష్మమ్మ దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు. పురోహితులు బ్రహ్మశ్రీ విశాలాచార్యులు కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేసిన దంపతులకు స్వాములు శాలువాతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో హనుమాన్ ,దుర్గామాత, శివదీక్ష స్వాములు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

**గోవిందరావుపేట, ప్రభాతవార్త** మండలంలో కార్తీక పౌర్ణమి పూజలు స్థానిక భక్తాదులు ఘనంగా నిర్వహించారు. ఆలయాలలో బుధవారం భక్తాదులు ఆలయాలకు తరలివచ్చి విశేషంగా పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని గోవిందరాజుల గుడి, శివ నాగేంద్ర స్వామి, చల్వాయి, ప్రాజెక్ట్ నగర్ గ్రామాలలో ఉన్న శివ ఆలయాల వద్ద, ఉసిరి,మారేడు చెట్ల కింద, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి పిండి నైవేద్యాలతో దీపాలు వెలిగించి శివనామ స్మరణలతో మారుమోగించారు. . కొబ్బరికాయలు కర్పూర హారతులు, స్వామి వారికి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తాదులకు ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అప్రమత్తతే రక్ష... నిర్లక్ష్యమే ప్రమాదం

### ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అవసరం

**చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో నిర్లక్ష్యం, అజాగ్రత్తల కారణంగా పాము కాటుకు ప్రాణాలు కోల్పోతున్నారు. పొలాల్లో పనులు చేస్తున్న రైతులు, గృహిణులు, చిన్నారులు కూడా ఈ ప్రమాదాలకు బలవుతున్నారు. ఇంటి ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం, పాత సామాన్లు అస్తవ్యస్తంగా ఉండడం వల్ల పాములు, కీటకాలు, విషపురుగులు ఆవాసంగా మార్చుకుంటాయి. మనం అజాగ్రత్తగా కదలాడినప్పుడు అవి మనపై దాడి చేసే అవకాశం ఉంటుంది. చిన్న చిన్న పురుగులు ఇంట్లోకి ప్రవేశించకుండా సరైన జాగ్రత్తలు తీసుకుకపోవడం కూడా ప్రమాదాలకు ఇదో కారణం. ఇలాంటి ప్రమాదాలను నివారించాలంటే అప్రమత్తత, జాగ్రత్త చర్యలే అత్యంత కీలకం.

### విషపురుగులు, పాములు ఇంట్లోకి రావడానికి ప్రధాన కారణాలు..

ఇంటి చుట్టూ పిచ్చిమొక్కలు, పనికిరాని సామాన్లు, రాళ్లు, చెత్తాచెదారం పేరుకుపోవడం. ఇంట్లో ఎలుకలు, కప్పలు వంటి చిన్న జంతువులను తరిమే చర్యలు లేకపోవడం (వాటిని వెంబడించేందుకు పాములు వస్తాయి) తలుపులు, కిటికీలకు రక్షణ జాలీలు ఏర్పాటు చేసుకోకపోవడం. చెరువులు, కాలువలు, జలాశయాల దగ్గర ఇళ్లున్నా జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడం. ఇళ్ల చుట్టూ పుట్టలు, రంధ్రాలు, బీటలు ఉండటం. పెరట్లో, పొలాల్లో పెరిగిన గడ్డి, చెత్త దిబ్బలు వదిలేయడం.

### పాము కాటు తర్వాత చేయాల్సిన తక్షణ చర్యలు

కాటు వేసిన భాగాన్ని కదిలించకూడదు. కాటు వేసిన ప్రదేశం పైభాగంలో మృదువైన వస్త్రంతో కొంచెం బిగువుగా నెమ్మదిగా కట్టాలి. చేతికి, కాళ్లకు బిగువుగా ఉన్న ఉంగరాలు, గాజులు వంటి ఆభరణాలు వెంటనే తీయాలి. కరిచిన చోట నోటితో రక్తం పీల్చకూడదు.. అది మరింత ప్రమాదకరం. బాధితుడు, పక్కవారు భయపడకూడదు. ఆందోళన వల్ల రక్తపోటు పెరిగి విషం వేగంగా వ్యాపించే ప్రమాదం ఉంటుంది. కాటు జరిగిన 15-20 నిమిషాల్లోపు సమీప ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించాలి.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :**





మత్స్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని మూడు చెరువుల్లో సూపరింటెండెంట్ వీరమల్ల శ్రీనివాస్, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు అన్నెబోయిన రమేష్ లతో కలిసి వారు బుధవారం 1.50లక్షల ఉచిత చేపపిల్లలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో చేప పిల్లలను పంపిణీ చేస్తోందని.. మత్స్యకారులు పెరిగిన చేపలను విక్రయించి ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, నాయకులు కొయగూర నర్సింహా, బండ అంజయ్య, చెరుకు స్వామి, దోర్నాల రామచంద్రం, దుబ్బ కుమారస్వామి, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ప్రధానకార్యదర్శి జవాజి రమేష్, ఉపాధ్యక్షుడు కుంభం మల్లయ్య, కోశాధికారి జోగు రాములు, డైరెక్టర్లు కుంభం సత్తయ్య, భాషగోని సత్తయ్య, జవాజి లింగస్వామి, దొంతరబోయిన శ్రీకాంత్, సంఘం నాయకులు కుంభం కిష్టయ్య, కుంభం భాషయ్య, కుంభం బలరాం, అన్నెబోయిన లక్ష్మయ్య, జోగు రామకృష్ణ, జవాజి శేఖర్ పాల్గొన్నారు.




## కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 5** నకిరేకల్ పట్టణ ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఈరోజు కార్తీక మాసంలో శివునికి మరియు భక్తులకు అత్యంత విశేషమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ కుటుంబ సమేతంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందిఆలయ పూజారి లక్ష్మీనరసింహ శర్మ ఆధ్వర్యంలో శివాలయంలో కుంకుమార్చన పుష్పార్చన పాలాభిషేకాలు పంచామృత అభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు భక్తులు వేకువజాము నే దేవాలయాలకు వచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు కార్తీక బుధవారం కావడంతో అయ్యప్ప స్వాములు శివ స్వాములు వివిధ మాలధారణ స్వాములు మొక్కలను తీర్చుకున్నారు కార్తీక బుధవారం కావడంతో వివిధ మలాదరణ స్వాములు భక్తులు ప్రజలు తండోపతండాలుగా భగవంతుని దర్శనానికి రావడంతో ఆలయాలు కిటకిటలాడాయి ఆలయాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల రమేష్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు

## గోపా ఆధ్వర్యంలో 9న కార్తీక వనభోజనాలు

**కట్టంగూర్, నవంబర్ 5, ప్రభాతవార్త,**



గౌడ ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 9వ తేదీన ఆదివారం రోజున ఇందిరా పార్క్ హైదరా బాద్ లో జరగబోయే కార్తీక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా కమిటీ తీర్మానించింది. ఈ మేరకు నల్లగొండలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సైదులు గౌడ్ మాట్లాడుతూ,"గోపా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరగబోయే కార్తీక వనభోజన కార్యక్రమం గౌడ సమాజ ఐక్యతకు, సాంస్కృతిక పరంపరలకు ప్రతీకగా నిలవాలి. మన నల్లగొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలి" అని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ గా పాలకూరి యాదగిరి గౌడ్ గారిని, జాయింట్ సెక్రటరీలుగా కొల్లు బాలకృష్ణ గౌడ్, పెద్ది రమేష్ గౌడ్ లను ఎక్జిక్యూటివ్ మెంబర్లుగా బోయపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కట్టంగూరి శ్రీను గౌడ్ గారలను కమిటీ కార్యవర్గం లోకి తీసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి పోలగాని వెంకటేశ్వర్లు గౌడ్, గోపా నల్గొండ టౌన్ అధ్యక్షులు బోయపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్, వట్టికూటి గురుమూర్తి గౌడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు పంతంగి కరుణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

### జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం



**చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :** మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని పెద్ద చెరువులో జిల్లా మత్స్యశాఖ సూపరింటెండెంట్ వీరమల్ల శ్రీనివాస్, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బుంగపట్ల తిమ్మయ్యలతో కలిసి బుధవారం 72వేల ఉచిత చేప (రవ్వ, బొచ్చె, మెరిగె) పిల్లలను వదిలారు. తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందించే చేపపిల్లలతో 100 కుటుంబాలు ఉపాధి పొందుతున్నామని, ఆర్థికంగా ఉపాధి పొందడం వలన మత్స్య కార్మికులందరూ ఆనందం వ్యక్తం చేశారు. చేప పిల్లల పంపిణీకి సహకరించిన ప్రభుత్వానికి, అధికారులకు, మత్స్యకార్మికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మోర సత్తయ్య, భైరబోయిన భిక్షం, దేశగాని మల్లయ్య, నూతి వెంకటేశం, నూతి తిరుమలేష్, మోర సత్తయ్య, నూతి కిష్టయ్య, దేశగాని గోపాలస్వామి, నూతి యాదయ్య, నూతి సతీష్, యాట నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**కట్టంగూర్, నవంబర్ 5, ప్రభాతవార్త,**

శివునికి ఎంతో ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీక మాసంలోని కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం మండల వ్యాప్తంగా శివాలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. శివాలయాలల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా జరిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. దేవాలయాలకు ఆశేష భక్తులు వేకువ జామున చేరుకొని స్వామికి అభిషేకాలు జరిపి హారతి తీసుకున్నారు. శివనామ స్మరణతో ఆలయాలు కిక్కిరిశాయి. భక్తులంతా భోళా శంకరునినామాన్ని స్మరించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం వద్ద ఆకాశదీపాన్ని వెలిగించారు. స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. రాత్రి మహిళ భక్తులు తమ ఇళ్ల ముందు దీపారాధనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ పూజారులు శ్రీ రామడుగు శ్రీనివాస్ శర్మ, కొటారు సత్యనారాయణ శర్మ, పెండ్యాల శివప్రసాద్ శర్మ, నర్సింగోజు బిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.





# ఛాయా సోమేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి

### శివనామ స్మరణంతో మార్మోగిన శివాలయాలు

### కిలోమీటర్ మేర క్యూ లైన్ లో స్వామివారి దర్శనానికి భక్తులు





**నల్గొండ రూరల్ నవంబర్ 5, ప్రభాతవార్త:** కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా మహా పర్వదినమైన కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. బుధవారం నల్గొండ పట్టణంలోని పానగల్లులో గల శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి దర్శనానికి భక్తులు జిల్లా వ్యాప్తంగా ఉదయం నుండే ఆలయానికి చేరుకొని కిలోమీటర్ మేర క్యూ లైన్ లో భక్తులు నిలబడ్డారు. పానగల్లు ఛాయా సోమేశ్వర ఆలయంతో పాటు పచ్చల సోమేశ్వర స్వామి ఆలయం ఇతర శివాలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించి శివనామ స్మరణంతో మార్మోగాయి. ఈ సందర్భంగా భక్తులు పరమశివుడికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, బిల్వార్చన, నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. కార్తిక పౌర్ణమి రోజున అత్యంత విశిష్టమైనదిగా పూజలు నోములు ఆచరిస్తారు. ఈ రోజునే ఉదయాన్నే నదులు కాలువలు బావి వద్ద లేదా ఇంట్లో చల్లటి స్నానం చేసి తులసి కోట, నేతి దీపాలు కొందరు ఉసిరి దీపాలు వెలిగిస్తారు. బోళా శంకరుని శ్రీమహావిష్ణుని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. చాలామంది కార్తీక పురాణం చదువుతారు. కార్తీక మాసం అంతా హరహర మహాదేవ శంభో శంకర అంటూ పరమేశ్వరుని నామ స్మరణంతో ఆలయాలు మారుమోగుతాయి. అంతేకాకుండా 365 ఒత్తులతో దీపారాధన చేసి పరమేశ్వరుని కొలిచి భక్తి పారవశ్యంలో మునిగిపోతారు. భక్తులు రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళ పూజలు, లక్ష పత్రి పూజ, అమ్మవారికి లక్ష కుంకుమార్చన ప్రత్యేక పూజలు, వ్రతాలతో ప్రముఖ ఆలయాలన్నీ కిటకిటలాడుతాయి. కార్తీక మాసంలో వనభోజనాలు మరో విశిష్ట కార్యంగా భావిస్తారు.

## మామిడాల అభివృద్ధికి మంత్రి కోమటిరెడ్డి ఎనలేని కృషి



**తిప్పర్తి నవంబర్ 5 ప్రభాతవార్త** మామిడాల అభివృద్ధికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంతో కృషి చేశారని మామిడాల మాజీ సర్పంచ్ నాగరాణి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ అన్నారు . మామిడాల. గోదావరి గూడెం .ఎల్లమ్మ గూడెం .రహదారి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ప్రతి ఊరిలో కరెంటు లో వోల్టేజి సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు అదేవిధంగా మామిడాల గ్రామానికి చెరువు నీటి సమస్య తీవ్రంగా ఉండేది మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో డిపార్టీ కాలువ నుండి పెండింగ్లో ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించి కాలువ తీయడంతో పాటు విరువైపులా రోడ్డు వేయించడం జరిగిందని అన్నారు మామిడాల గ్రామపంచాయతీ మోటర్లు సమస్య ట్రాన్స్ఫారం సమస్యను పూర్తిగా పరిష్కరించడం జరిగిందని ఇటీవల మంత్రి మావిడాలకు రావడంతో గ్రామంలో ఉన్న హై స్కూల్ సంబంధించి లక్ష రూపాయలు ప్రతీక్ ఫౌండేషన్ నుంచి ఇచ్చినట్టు తెలిపారు టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు పై చదువుల కొరకు తానే భరిస్తానని విద్యార్థులకు ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంత్రి గారి సహకారంతో వేగవంతంగా జరుగుతున్నాయని ఇప్పటికి 15 ఇండ్లు పూర్తి అయినాయని 25 లో స్లాబ్ లెవల్ వచ్చాయని ఇంకా కొన్ని ఇండ్లు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు మా గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అప్పల వెంకన్న. నగిరి వెంకన్న. గోపగోని నరసయ్య. విశ్వనాథుల పుల్లయ్య. కందుల సైదులు. కుమ్మరి కిరణ్. దండం ఏసోబు. కొత్తపల్లి నవీన్. గ్రామస్తులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



**తుర్కపల్లి ,నవంబర్ 5 ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని మైసని గుట్ట పైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారిని స్వామి వారిని ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించి కళ్యాణమంటపానికి తీసుకొని వచ్చారు.అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రం చరణాలతో స్వామివారి కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు.కళ్యాణ అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించుకొని మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు ,మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, కొక్కొండ సత్తయ్య, పలుగుల లింగయ్య, గుడి పూజారులు టి .చక్రపాణి, రవి, సంతోష్, కరణం రాజేశ్వర్ శర్మ పబ్బోజు వీర బ్రహ్మాచారి , పబ్బోజు దశాంత్,అన్నదాత లక్కాకుల కర్ణాకర్, గ్రామస్తులు దొమ్మాట బాబు, పోతరాజు నరసింహులు, తోడేటి జహంగీర్, పలుగుల ప్రేమ్చందర్, కనకరాజు, పోగుల శ్రీను, కొక్కొండ రాము ,గడ్డమీది మధు, జేరిపోతుల యాదగిరి, ఇటుక పల్లి భాస్కర్, గొర్ల రామచంద్రం ,ఎరుకల శ్రీను, చెన్నూరి మహేష్, గడ్డమీది వేణు, సుమారు 15 గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వంటగ్యాస్ ప్రమాదానికి బీమా

### తెలుసుకుంటే నష్టం లేదు..

### అవగాహన లేకపోతే అవకాశమే కోల్పోతాం

**చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :** లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్ పీజీ) వంట గ్యాస్ ఇప్పుడు ప్రతి ఇంటా తప్పనిసరి అయింది. దీంతో ఎన్ని లాభాలు ఉన్నాయో, అప్రమత్తంగా లేకపోతే అంతకు మించి ప్రమాదాలు చోటు చేసుకుంటాయి. కొన్ని సార్లు మనం జాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు సంభవిస్తాయి. ఇలాంటి సమయంలో వినియోగదారుల కుటుంబానికి రూ.30 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. అందుకు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. వినియోగదారులకు సరైన అవగాహన లేక నష్టపోతున్నారు. గ్యాస్ బుక్ చేసుకున్నప్పుడు పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా ఈ బీమా వర్తిస్తుంది.

### ప్రమాదం జరిగితే పరిహారం వర్తించేది ఇలా..

ఆస్తినష్టం వాటిల్లితే రూ.2 లక్షల బీమా. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే రూ.6 లక్షలు చెల్లిస్తారు. ప్రమాదం బారినపడి చికిత్స పొందుతున్న ఒక్కో సభ్యుడికి రూ.2 లక్షలు, తక్షణ సాయం కింద రూ.25 వేలు ఇవ్వాల్సి ఉంటుంది. కుటుంబం మొత్తానికి గరిష్ఠంగా రూ.30 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. ఇందుకు గాను ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే సమీప పోలీసుస్టేషన్, ఎల్ పీజీ డిస్ట్రిబ్యూటర్ ఏజెన్సీకి సమాచారం అందిస్తే విచారణ చేస్తారు. సిలిండర్ పేలడంతో ప్రమాదం సంభవించినట్లు నిర్ధారిస్తే సదరు డిస్ట్రిబ్యూటర్ ఆయిల్ కంపెనీకి, బీమా సంస్థలకు నివేదిస్తారు. పరిహారం పొందేందుకు మరణ ధ్రువపత్రం, పోస్టుమార్టం నివేదిక, వైద్య బిల్లులు, రసీదులు ఇవ్వాల్సి ఉంటుంది.




## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు





**ఆలేరు, నవంబర్ 5, ప్రభాతవార్త** కార్తీక మాసంలోని పవిత్ర పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆలేరు మండలం కొలనుపాకలోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. తెల్లవారు జామున నుంచే భక్తులు, ఋఖ్యంగా మహిళలు, శివనామస్మరణతో ఆలయాలకు తరలివచ్చారు. శివాలయాల పరిసరాలు హరహర మహాదేవ శబ్దాలతో మారుమ్రోగాయి. జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఈ వేడుకల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఆలేరు సీఐ యాలాద్రి పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నాలుగు గంటల నుంచే మహిళలు ఇంటి ముందు తులసిగద్దల వద్ద దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, హారతులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు 365 వత్తుల కార్తీక దీపాలను వెలిగించి స్వామివారికి సమర్పించారు. దీపాల కాంతులతో దేవాలయాలు వెలిగిపోగా, శివనామ స్మరణతో మారుమోగిన వాతావరణం ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంతం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమం లో పంచాయతీరాజ్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, మాజి సర్పంచ్ గంగుల శ్రీనివాస్, మామిడాల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**యాదగిరిగుట్ట, నవంబర్ 05,ప్రభాతవార్త:**

సదర్ సమ్మేళనాన్ని చెయ్యాలని శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం యాదవ్ అన్నారు.బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో యాదవ సంగం ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన ఈ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. సదర్ సమ్మేళనానికి యాదవ సంఘం నాయకులు యువత యాదవ కుల బంధువులు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.అఖిలభారత యాదవ మహాసభ యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర్ల సతీష్ యాదవ్ మాట్లాడుతూ యాదవ కుల బంధువులు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు గుండెబోయిన సురేష్ యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్, ఆవు శెట్టి రమేష్ యాదవ్, పర్వతం రంజిత్ యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు పసుల బాలయ్య యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు



## ఘనంగా డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త**

ప్రజాతంత్ర యువజన సమైక్య డి.వైఎఫ్.ఐ 46 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం మండలంలోని సిరిపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా గ్రామంలో డివైఎఫ్ఐ జెండాను గ్రామ శాఖ అధ్యక్షుడు సిలివేరు రమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో భగత్ సింగ్ లాంటి వీరుల ఆశల వారసత్వంతో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య 1980 సంవత్సరంలో పంజాబ్ రాష్ట్రంలోని లుథియానాలో డివైఎఫ్ఐ ఆవిర్భవించింది అని, ఖిఅందరికీ విద్య అందరికీ ఉపాధిఖి అనే నినాదంతో దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తూ యువతను చైతన్యం చేస్తుందన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా నిరసన పోరాటం చేస్తూ, ఒకవైపు పోరాటాలు చేస్తూనే మరోవైపు విస్తృతంగా సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలంటూ కూడా పోరాటాలు చేపడుతుందని, ఖిఅవినీతి అంతం డివైఎఫ్ఐ పంతం ఖి అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పోరాటాల నిర్వహించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి ఏళ్ల శ్రీకాంత్, వర్కాల రాజు,సిలివేరు రాజు,కూనూరు గణేష్, నరసింహ విజయ్, నవీన్,వేణు, కన్నా రెడ్డి, నవీన్, అనిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## 8న జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**బీబీనగర్, నవంబర్ 5 ప్రభాతవార్త**



:నవంబర్ 8న రామన్నపేటలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియుజిల్లా నాయకులు గాడి శ్రీనివాసు సిఐటియు మండల కన్వీనర్ కందడి దేవేందర్ రెడ్డి లు మాట్లాడుతూ 1970లో సిఐటియు ఆవిర్భవించిన నుండి నేటి వరకు అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో దేశంలోనే అగ్రగామిగా కార్మిక సంఘంగా సిఐటియు పనిచేస్తుందని అన్నారు. కార్మికులకు నష్టం చేసే ప్రభుత్వ విధానాలను కార్మికులను ఐక్యం చేస్తూ రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో రైతులకు అండగా నిలబడింది సిఐటియు అని అన్నారు.సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గ హక్కులను కాలరాస్తు కార్పోరేట్ ప్రయోజనకోసం,దేశ స్వతంత్రానికి పూర్వంనుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వము రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. 8 గంటల పని దినాలను శ్రమ కాలాన్ని బట్టి 12 గంటలకు పెంచుతూ కార్మికులకు నష్టం చేసే అనేక అంశాలను లేబర్ కోడుల రూపంలో కేంద్ర ప్రభుత్వము తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి మందయాదగిరి, అధ్యక్షులు నాంపల్లి భాస్కర్, బట్టీల ఆంజనేయులు,పొట్ట దేవమ్మ ,సుగుణ,ఉట్ల లింగమ్మ, చెలిమల బాలరాజు, కాడిగళ్ల బాబు,గొడ్డన్న శ్రీనివాసు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో కిక్కిరిసిన భక్తులతో కార్తీక పౌర్ణమి వేడుకలు

**భువనగిరి రూరల్ నవంబర్ 5 ప్రభాతవార్త**

:కార్తీక పౌర్ణమి సందర్భంగా సూర్యోదయానికి ముందే భువనగిరి పట్టణం, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణ కేంద్రంలోని పచ్చని కట్ట సోమేశ్వరాలయంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీహరి అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశం, ఆలయ మాజీ అధ్యక్షులు మంచాల ప్రభాకర్,



గురుస్వాములు దిండి సత్యం, చీకటిమల్ల రాములు, పోకల సోమన్న, సుగ్గుల చంద్రశేఖర్, ప్రభాకర్ పద్మాల, మిత్తింటి భాస్కర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి నిబంధనలు కొర్రీలు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం**

**రామన్నపేట, నవంబర్ 5 ప్రభాతవార్త**



రైతులు ఆరుగాలం కష్టపడి పత్తి పంట సాగు చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, రైతులకు ఎలాంటి నిబంధనలు కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వాతావరణం సహకరించక నెల రోజుల నుండి ఎడతెరిపిలేని వర్షాలకు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇప్పటికే పత్తి సాగుకు పెట్టుబడి పెరిగి కూలీలు దొరకక నిండా మునిగిన రైతులకు తాజాగా ప్రభుత్వాలు తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో రైతులు సతమతమవుతున్నారని తెలిపారు.స్లాట్ విధానంలో పత్తి అమ్మకానికి ముందే స్లాట్ బుక్ చేసుకోవడం, ఓ.టీ.పీ సమస్యలు ఎదురవుతున్నాయని,ఒక ఎకరంకు 7 ఏడు క్వింటాళ్ల పత్తి దిగుబడిని మాత్రమే కొనుగోలు చేస్తామని, తేమశాతం 8 నుండి 12 శాతం వరకు ఉంటే మాత్రమే దిగుబడి చేసుకుంటామని, పత్తి కేంద్రం వద్ద అధికారులు చెప్పుతుండడంతో రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారని మల్లేశం ఆవేదన వ్యక్తం చేశారు.తేమ శాతం ఎక్కువ రావడం వల్ల పత్తి కొనుగోలు చేయడం లేదని, ఏమి చేయాలో అర్థం కాక రైతులు పరిస్థితుల్లో దళారుల వద్ద తక్కువ ధరకు క్వింటాకు5000 నుండి6000 అమ్ముకొని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.కావున రైతులుగత సంవత్సరం మాదిరిగానే పత్తి రైతులకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని సి.సి.ఐ కొనుగోలు చేయాలని, తేమ శాతం ఎక్కువగా ఉన్నా కొనుగోలు చేయాలని, పత్తి అమ్మకానికి స్లాట్ విధానాన్ని రద్దు చేసి రైతు ఇష్టమున్న కాటన్ మిల్లు వద్ద పత్తి అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలని, ప్రస్తుత సంవత్సరం తీసుకొచ్చిన కొత్త నిబంధనలను వెంటనే ఎత్తివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## ప్రతీ రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్**



**గుండాల, నవంబర్ 5 ప్రభాతవార్త**మండలంలో ఉన్న రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ సూచించారు.గుండాల మండలంలోని తుర్కల షాపురం, వంగాల గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సీజనల్ స్వభావం కలిగినదని, దీని నివారణకై ప్రతి రైతు ముందస్తుగా టీకాలు వేయించుకోవాలన్నారు.ప్రభుత్వం ఉచితంగా ఈ టీకాలు అందుబాటులో ఉంచిందని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు ఆయనతో పాటు వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్రులు వంగూరి గోవిందు, కిష్టయ్య, శ్రీను, నరేష్, శేఖర్, సోమశేఖర్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.పశువులలో వ్యాధి సంక్రమణలు తలెత్తకుండా శుభ్రత, సమయానుసారమైన టీకాలు, పశుగ్రాసం సరఫరా పట్ల జాగ్రత్తలు పాటించాలని రైతులకు పశువైద్య అధికారులు సూచించారు.

## శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయం లో అన్న ప్రసాద వితరణ

**మునగాల, నవంబర్ 5, ప్రభాతవార్త**



:మునగాల మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టటం అభినందనీయమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావంతో కలిగి ఉన్నప్పుడు ప్రశాంతత లభిస్తుంది అన్నారు. తొలుత ఆలయంలో పతాకావిష్కరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ తూముల వీరస్వామి, గంధం అంజయ్య, గ్రామ పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరావు, బోనాల వెంకటప్పయ్య, గాయం సత్యనారాయణ రెడ్డి, సుధీర్ రెడ్డి, వంగవీటి గురుమూర్తి, పివిడి ప్రసాద్, ఉపేందర్, వెంకన్న, సైదారావు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**...బీబీనగర్, నవంబర్ 5 ప్రభాతవార్త:**



మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమిని ఘనంగా భక్తులు జరుపుకున్నారు. శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు భక్తులు జరుపు కున్నారు. మండలంలోని మహాదేవపురం, కొండమడుగు గ్రామంలో గల శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల తాకిడి ఎక్కువైంది. ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకాలు నిర్వహించి దీపారాధనలు చేశారు. ఆలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించారు

## సురేంద్రపురి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**భువనగిరి రూరల్ నవంబర్ 5 ప్రభాతవార్త**



: మండల పరిధిలోని సురేంద్రపురి దేవాలయంలో కార్తీకమాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ చైర్ పర్సన్ కుంద ప్రతిభ, ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పంచముఖ ఉమామహేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, రుద్రహోమం, 60 అడుగుల పంచముఖ హనుమదీశ్వరుల పాదాలకు 108 కలశాలతో క్షీ రాభిషేకం, ధ్వజ అవరోహణం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ముగింపు రోజు కావడంతో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు.

## నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా పనిచేద్దాం

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, నవంబర్ 5. ప్రభాతవార్త:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు యాదవులందరూ సమిష్టిగా పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షి స్తూ బుధవారం బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో సుమారు 100 వాహనాల్లో సుమారు 1500 మంది యాదవ కార్యకర్తలు నవీన్ యాదవ్ కు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారానికి బయలుదేరారు. బి ఎల్ ఆర్ నాయకత్వంలో జరిగే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో యాదవులందరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ఆయన విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయ ఉపేందర్ రెడ్డి, మండల నాయకులు గుండు నరేందర్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ చల్లా నాగమ్మ వెంకన్న, నాయకులు పొదిలి వెంకన్న, కట్టెబోయిన రామలింగయ్య యాదవ్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి కంచుగంట్ల లింగయ్య యాదవ్, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు జంగా లక్ష్మణ్ యాదవ్, చిలకల మురళి యాదవ్, గాలం వెంకన్న, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్,సంద్రాల వెంకన్న యాదవ్, కుర్ర వెంకన్న యాదవ్ తదితరులున్నారు.




## ఉచిత సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మాజీ సైనికుడు సుధాకర్

మిర్యాలగూడ. నవంబర్ 5 ప్రభాత వార్త :

లైఫ్ సర్టిఫికెట్ జారీకి రెడ్డికాలనీ మీ సేవ కేంద్రంలో విశ్రాంత సైనికులకు అందిస్తున్న ఉచిత ఆన్లైన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సైనికుడు దోమకొండ సుధాకర్, పందాల నరేందర్ గౌడ్ లు కోరారు. బుధవారం మీ సేవ నిర్వాహకుడు గయాసుద్దీన్ని వారు సన్మానించి మాట్లాడారు. దేశ భద్రతకు విశేష సేవలు అందించిన మాజీ సైనికులను గౌరవిస్తూ ప్రతి ఏటా నవంబర్ నెలలో సమర్పించే లైఫ్ సర్టిఫికెట్ ఆన్లైన్ సేవలు ఉచితంగా అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులు, అనారోగ్య పరిస్థితుల్లో ఈ సేవ కేంద్రానికి రాలేని వారి ఇంటికెళ్లి ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేస్తానని గయాసుద్దీన్ పేర్కొన్నారు. అవకాశం మాజీ సైనికులు వారి కుటుంబీకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వాడపల్లి సంఘములో స్థానమాసరిస్తున్న భక్తులు

మిర్యాలగూడ: ప్రభాతవార్త:





కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా కార్తీకశోభ వెల్లివిరిసింది. పవిత్ర కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని తెల్ల వారు జామునే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ శైవ క్షేత్రం వాడపల్లి మీనాక్షి అగస్తేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. కృష్ణా మూసి



సంఘమ క్షేత్రం లో పవిత్ర స్నానం ఆచరించిన భక్తులు అక్కడే కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని మెయిన్ బజారు శివాలయం, బోటింగ్ పార్క్ శివాలయల వద్దకు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై కార్తీక దీపాలు వెలిగించారు. సాధారణ భక్తులతో పాటు మాల దారణ చేసిన స్వాముల రాకతో ఆలయాలన్నీ రద్దీగా మారాయి. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో వన్ టౌన్, టూ టౌన్, రూరల్ సిఐలు నాగభూషణ్ రావు, జెట్టి సోమ నరసయ్య, పి ఎన్ డి ప్రసాద్ లు బందోబస్తును నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని శివాలయంలో డాక్టర్ రమాదేవి బృందం ప్రత్యేక పూజలు చేశారు.

## నేడు విద్యుత్ అంతరాయం

మిర్యాలగూడ. నవంబర్ 5 ప్రభాతవార్త

దామరచర్ల మండలం పరిధిలోని 11కేవీ లైన్ షిఫ్టింగ్ పనులు పురస్కరించుకొని ఈ నెల 6న వీర్లపాలెం గ్రామ, అగ్రికల్చర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏ ఈ అబ్దుల్లా హబీబ్ బుధవారం తెలిపారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కలిగే విద్యుత్ అంతరాయాన్ని గృహ వాణిజ్య వ్యవసాయ వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ నవంబర్ 5 ప్రభాతవార్త

మాడుగులపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని మరమ్మతుల నిమిత్తం 33/11 కేవీ మొలకపట్నం, లక్ష్మీదేవి గూడెం, తడకమళ్ళ, సీతయ్యతండా, పాములపాడు సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు ఈనెల 6న ఉదయం 8:30 గంటల నుండి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వేములపల్లి ఏఈ బి. నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ, వాణిజ్య, అగ్రికల్చర్, ఇండస్ట్రియల్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలన్నారు.

## లీగల్ ఏజ్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ గా బొమ్మ వెంకటేష్

భువనగిరి రూరల్ నవంబర్ 5 ప్రభాతవార్త:



భువనగిరికి చెందిన సీనియర్ న్యాయవాది బొమ్మ వెంకటేష్ లీగల్ ఏజ్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ గా నియమితులైన సందర్భంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్,సీనియర్ న్యాయవాది గొట్టిపాముల బాబురావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజలకు న్యాయ సేవలు,సలహాలు అందించడంలో అనునిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ సంఘం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మాటూరు అశోక్, ప్రతినిధులు ఎలగందుల కృష్ణమూర్తి, కస్తూరి శివకుమార్ పాల్గొన్నారు.

## దశదశ కర్మ కు హాజరైన బిఆర్ఎస్ నాయకులు

నూతనకల్.. నవంబర్ 05 ప్రభాతవార్త..

మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాల సత్యనారాయణ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ చూడి లింగారెడ్డి బిక్కి బుచ్చయ్య గౌడ్ పులుసు లింగ మల్లయ్య రేసు వెంకటేశ్వర్లు బత్తుల విద్యాసాగర్ బత్తుల విజయ్ ఉప్పల వీరు యాదవ్ చిరంజీవి యాదగిరి వెంకన్న లింగయ్య కోటేష్ తదితరులు నివాళులర్పించారు

## జిల్లా వ్యాప్తంగా నిర్వహించే నిరసనలను విజయవంతం చేయాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :




నవంబర్ 10న యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రాలన్నిటిలో నిరసన కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ నిరసనల్లో వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. భువనగిరిలోని వృత్తిదారుల కార్యాలయంలో బుధవారం జరిగిన జీఎంపీఎస్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవాలకు ఉచితంగా నట్టల మందులు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజుల్లో గొర్రెల పంపిణీ చేస్తామని వాగ్దానం చేసినా, రెండు సంవత్సరాలు గడిచినా ఆ వాగ్దానం అమలు కాలేదని ఆయన విమర్శించారు.మద్దెపురం రాజు మాట్లాడుతూ, మూతివాపు, డెక్కవాపు రోగాలు, వీధికుక్కల దాడులు, రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక జీవాలు చనిపోతున్నాయని,దీంతో గొల్లకురుమలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నా రు. అంతేకాక జిల్లాలో గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయన్నా రు..ఎన్నికల వాగ్దానాల అమలు, వృత్తి సంబంధిత సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా నవంబర్ 10న జరిగే ఆందోళన పోరాట కార్యక్రమాల్లో గొల్లకురుమలు, గొర్లకాపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బందారు నర్సింహ, ప్రధాన కార్యదర్శి దయ్యాల నర్సింహ, ఉపాధ్యక్షులు బుదుమ శ్రీశైలం, ఎల్లంల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు క్యాసాని నవీన్, బీమనబోయిన బాలరాజు, నరాముల గణేష్, బుగ్గ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెరువుకు, కట్టమైసమ్మకు పూజలు

వలిగొండ నవంబర్ 5 ప్రభాతవార్త:



మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో గల చెరువునింపి దశాబ్దాల కల నెరవేర్చిన భగీరథుడు చేగూరి మల్లేశంకు హాట్సాఫ్ తెలుపుతూ బుధవారం గ్రామ రైతన్నలు ఆయనతో కలిసి చెరువుకు కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బునాది కాలువ ద్వారా వచ్చే నీళ్లు గ్రామ చెరువుకు మళ్లించడాని తన సొంత నిధులు ఖర్చు చేయడంతో ఆయన ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మల్లేషన్న యువ సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

.నూతనకల్.. నవంబర్ 05 ప్రభాత వార్త.

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని దేవాలయాలు బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. దేవాలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించడంతో పాటు పుష్పార్చన,కుంకుమార్చన, పాలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఆలయాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు.ఈ పూజా కార్యక్రమాలలో ఆయా గ్రామాల పెద్దలు,మాలాధారణస్వాములు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక దీపాలతో వెలుగొందిన ఆలయాలు

**భక్తులతో పోటెత్తిన శివాలయాలు**

**కార్తీకదీపాలు వెలిగించిన మహిళలు**

నేరేడుచర్ల నవంబర్ 5 ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమి సందర్భంగా నేరేడుచర్ల పట్టణము మండలంలోని ఆలయాలు కార్తీక దీపాలతో వెలుగొందాయి, బుధవారం వేకువ జాము నుండే మహిళలు పుణ్యస్నానాలు చేసి అరటి దొప్పల లో నెయ్యి దీపాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వెలిగించారు, దీపాలు వెలిగించడానికి వచ్చిన మహిళలతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయి మహిళలు దీపాలు వెలిగించడంతో ఆలయ పరిసర ప్రాంతం మొత్తం దీప కాంతులు వెదజల్లాయి, స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో, విజయదుర్గా ఆలయంలో, శ్రీ కోదండ రామాలయంలో చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో, పెంచికల్ దిన్న లోని రామాలయంలో ఆలయ పూజారులు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, మొలుగు శ్రీనివాసచార్యులు, బృందావనం శ్రీరామ నరసింహ తేజ, ఇరువంటి శ్రీనివాస శాస్త్రి, హరి సురేష్ కుమార్ శర్మ, ఆధ్వర్యంలో దిర్సించర్ల లోని రామలింగేశ్వర ఆలయం లో, గుడు గుంట్ల పాలెం లోని శివాలయంలో రుద్రాభిషేకాలు పంచామృతాభిషేకాలు దీపారాధనలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఆలయాలన్నీ భక్తజన సందోహంతో కిటకిటలాడాయి, శివనామస్మరణతో మార్మోగాయి, ఆలయ కమిటీ చైర్మన్లు రాచకొండ రామకోటేశ్వరరావు, చిత్తనూరి సత్యనారాయణ, కొణతం సత్యనారాయణ రెడ్డి, నాగండ్ల శ్రీధర్ లు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షి ంచి తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆయా ఆలయాల వద్ద నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా బందోబస్తు నిర్వహించారు, గతంలో కన్న భక్తులు అధిక సంఖ్యలో కార్తీక పౌర్ణమి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడంతో దర్శనం చేసుకోవడానికి అధిక సమయం తీసుకోవడంతో పలువురు భక్తులు అసౌకర్యానికి గురయ్యారు

## హుజూర్ నగర్ వార్త

## రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 5, ప్రభాతవార్త:



రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని హుజూర్ నగర్ పట్టణ ఎస్ఐ బండి మోహన్ బాబు అన్నారు. బుధవారం పట్టణంలో ప్రధాన రహదారిపై ఆటో డ్రైవర్ల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారు లపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియ మాలు పాటించాలని, ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్ లు కలిగి ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, స్థానికులు పాల్గొన్నారు

## ఈనెల 20న సూర్యాపేట జిల్లాకు సిపిఐ ప్రచార జాతర రాక

**డిసెంబర్ 26న సిపిఐ శతవసంతాల బహిరంగ**

**సిపిఐ నేతలు బెజవాడ వెంకటేశ్వర్లు, ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

నేరేడుచర్ల (పాలకీడు) నవంబర్ 5 ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీన సిపిఐ ప్రచార జాత సూర్యాపేట జిల్లాకు రానున్నదని, డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో లక్షలాది మందితో జరుగనున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు లు కోరారు బుధవారం పాలక వీడు మండలంలోని సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం చేసి 5,000 మంది నవ యువ కిశోరాల్లాంటి యువకుల ఆత్మ బలిదానంతో నైజాంమోన్ని పారదోలి తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసి పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన ఘన చరిత్ర గల సిపిఐ పార్టీ 100 వార్షికోత్స వాలకు ప్రతి ఊరి నుంచి కదలి రావాలని, భారతదేశంలో మొట్టమొదటిసారిగా సంపూర్ణ స్వాతంత్రానికి పిలుపునిచ్చిన చరిత్ర ఉన్న కమ్యూనిస్టు పార్టీఅని అన్నారు, నందికొండ ప్రాజెక్టు సాధన కోసం అనేక ఉద్యమాలు చేసి నందికొండ ప్రాజెక్టు సాధించి ఈనాడు లక్షలాది ఎకరాల పంటలు పండుతానికి ప్రధాన కార్నణ సిపిఐ పార్టీ చేసిన పోరాట ఫలితమేనని అలాంటి సిపిఐ పార్టీ వార్షికోత్స వాలకు రాజకీయాలకు అతీతంగా అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులంతా చేయూత అందించి బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు అలాగే ఈనెల 20వ తేదీన సిపిఐ శ తవసంతాల బహిరంగ సభ విజయాన్ని కాంక్షి స్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాత సూర్యాపేట జిల్లాలో నేరేడుచర్లలో ప్రవేశించనున్నదని అట్టి జాతర జిల్లా వ్యాప్తంగా ప్రచార జాత నిర్వహిస్తామని ఆ జాతకు సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ నాయకులు బాల నరసింహ నాయకత్వం వహిస్తారని తెలిపారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య పాలకుడు మండల కార్యదర్శి ముళ్ల జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు



## పంగ సాయమ్మ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 5, ప్రభాత వార్త :



పంగ సాయమ్మ మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ(ఎం)పట్టణ కార్యద ర్శి పల్లె వెంకటరెడ్డి అన్నా రు. పట్టణంలోని సుందర య్య నగర్ కాలనీ కి చెందిన సిపిఎం కార్యకర్త పంగ సాయమ్మ (70) అనారోగ్యం తో బుధవారం కన్నుమూశారు. సిపిఎం పార్టీ నాయకులు సాయమ్మ మృతదే హం పై పార్టీ జెండా కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించా రు. ఈ సందర్భంగా అయన మా ట్లాడుతూ సాయమ్మ ఎర్రజెండా నీడలో పనిచేసే మహిళా కార్మికు ల సమస్యలపై వ్యవసాయ కార్మి క సంఘం నాయకురాలుగా, సం ఘం జిల్లా కమిటీ సభ్యురాలిగా పనిచేస్తూ పోరాడిందని అన్నారు. వ్యవసాయ కార్మికులు, కూలీల ను సంఘటితం చేసి జరిపిన పో రాటాల్లో ముఖ్య పాత్ర పోషిం చిందన్నారు. ఆమె మరణం వ్య వసాయ కార్మిక వర్గానికి,సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, నాయకులు తురక వీరయ్య, పిట్టల నాగేశ్వర రావు, పంగ వెంకటి,ఇంటి తిరప య్య, పంగ వెంకన్న సీతయ్య త దితరులు ఉన్నారు.

## శివనామ స్మరణతో..... శివాలయాలు..... !!

గరిడేపల్లి,నవంబర్ 5, ప్రభాతవార్త :



ఎంతో విశిష్టత కలిగిన కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం మండలంలోని శివాలయాలు శివ నామ స్మరణతో మార్మోగి పోయాయి. కీతవారిగూడెం గ్రామంలోనీ శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి శివాలయం, పొనుగోడు చారిత్రాత్మక త్రిలింగేశ్వర దేవాలయంలో, గరిడేపల్లి లోని శివాలయంలో భక్తులు తెల్లవారుజాము నుండే శివనామస్మరణతో భక్తులు పూజలు నిర్వహించారు. కీతవారిగూడెం పార్వతి రామలింగేశ్వర దేవాలయం లో భక్తుల రాకతో పండగ వాతావరణం సంతరించుకుంది. కీతవారిగూడెం గ్రామం నుంచే కాక ఇతర గ్రామాలు, మండలాల నుంచి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కల్పించారు. భక్తులు తెల్లవారుజామునుండే దేవాలయంలో ఉదయం సుప్రభాత సేవ స్వామి వారికి మహాన్యాస పూర్వకంగా ఏకాదశి రుద్రాభిషేకం సహస్రనామార్చనము అమ్మవారికి కుంకుమ పూజ విశేష పుష్పాలంకరణ వివిధ హారతులు దేవాలయ కమిటీ వారిచే నిర్వహించడం జరిగిందని కీతవారిగూడెం దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ రాయప్రోలు భద్రయ్య శర్మ,శ్రీరామయ్య శర్మ,వెంకటేశ్వర శర్మ,అనిల్ కుమార్ శర్మ,తెలిపారు.కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు జుట్టుకొండ చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి తోడుపునూరి కృష్ణమూర్తి,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భీమలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు


హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 5, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ పట్టణంలోని భీమలింగేశ్వర స్వామి ఆలయం లో కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు తెల్లవారుజామున 4 గంటల నుంచి పెద్ద ఎత్తున దేవా లయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో అర్చకులు శ్రీని వాసశర్మ, దేవులపల్లి సుబ్రహ్మ ణ్య శర్మ లు స్వామివారికి మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం, మహా నివేదనం మంగళ నీరాజ న తీర్థ ప్రసాదాల కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆకా శ దీపం, అమ్మవారికి కుంకుమా ర్చన, లలిత సహస్ర పారాయ ణం, శివ స్తోత్రములు, పల్లకి సే వ, జ్వాలాతోరణం లు నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగం గా మహిళ భక్తులు పెద్ద ఎత్తున తెల్ల వారుజామునుంచి తరలి వచ్చి పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఆల యం లో కార్తీక పౌర్ణమి సందర్భం గా భక్తులకు ఎలాంటి అసౌక ర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వ హణ అధికారి గుజ్జుల కొండారెడ్డి నిర్వహించారు. ఈ పూజ కార్య క్రమంలో ఆలయ అభివృద్ధి కమి టీ సభ్యులు గజ్జి ప్రభాకర్, కీతా మల్లికార్జునరావు, ఒరుగంటి నా గేశ్వరరావు, కోట సూర్యప్రకాశ రావు, కంచర్ల అరవింద్ రెడ్డి, శ్రీని వాసరెడ్డి, చిన్నం సురేష్, పొను గుపాటి అశోక్, శీలం సైదులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వేపల సింగారం లో ఘనంగా అయ్యప్ప నగర సంకీర్తన

హుజూర్ నగర్ రూరల్ , నవంబర్ 05, ప్రభాతవార్త:



హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో బుధవారం అయ్యప్ప నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 6 న గ్రామంలో మడత రవి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పడిపూజ ,అగ్నిగుండం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందుకు సన్నందంగా నగర సంకీర్తన నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ,భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు .ఈ కార్యక్రమంలో దండాల వీరారెడ్డి గురుస్వామి, సోమవరపు వెంకట బ్రహ్మాచారి గురుస్వామి ,అయ్యప్ప భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# పోరాటాలు మాత్రమే దోపిడీ, పీడన,అణిచివేత ల నుండి ప్రజలను విముక్తి చేస్తాయి

: జిల్లా అధ్యక్షులు కల్లెపు అడవయ్య.




**రాజాపేట, నవంబర్ 5, ప్రభాతవార్త** భారత దోపిడీ పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక, బడా కార్పోరేట్, సామ్రాజ్యవాద అనుకూల విధానాలు,దోపిడీ, పిడన,అణిచివేత ల నుండి ప్రజలను మరిన్ని నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు మాత్రమే విముక్తి చేస్తాయని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య స్పష్టం చేశారు .బుధవారం రాజా పేట, సోమారం, లక్ష్మక్క పల్లి గ్రామాలలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రేగు శ్రీశైలం,బొమ్మకంటి శ్రీను,గిరిరాజు భిక్షపతి లు జండాలను ఎగురవేశారు.అనంతరం జరిగిన సభలో అడివయ్య మాట్లాడుతూ,గత అయిదు దశాబ్దాలకు పైగా దేశంలో కమ్యూనిస్టు విప్లవ కారులు భూమి, బుక్తీ విముక్తి కోసం ప్రాణాలకు తెగించి,అనేక త్యాగాలు చేస్తూ, రాజ్యం చే తీవ్ర చిత్ర హింసలకు గురయి, జైళ్లలో మగ్గుతూ అనేక అవరోధాలు,ప్రతికూల పరిస్థితులలో కూడా ప్రజలే ప్రాణంగా వీరోచితంగా పోరాడారని చారు మజుందార్, కానుసైన్యాల్ , కొల్లా వెంకయ్య, తరిమెల నాగిరెడ్డి,దేవులపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, పొట్ల రామనర్సయ్య,చంద్ర పుల్లారెడ్డి,నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర ప్రసాద్ తదితర వేలాది మంది వీరులు రక్తం చిందించారని వీరి త్యాగాల పునాదులపై నిర్మించిన పోరాటాల వల్ల ప్రజలు లక్షల ఎకరాల పంట భూములను స్వాధీనం చేసుకుని అనుభవిస్తున్నారని, నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన,తదితర పోరాటాలే అన్ని వర్గాల ప్రజల ఈతి బాధలను పరిష్కరిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య,మామిడాల బాల మల్లేష్, గుజ్జుల కిష్టారెడ్డి, ఎమ్మ బాలరాజు,దొంతి పుష్ప,దొంతి భిక్షపతి,దయ్యాల సిద్దులు,బొద్దుల మహేందర్,యెర్రగోకుల రంజిత్,మేక ఉపేందర్,జూకంటి చంద్రయ్య,పుప్పాల మల్లయ్య, కోయ బాబు, బండి సిద్దులు,కోజిగా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ క్రీడలకు సిద్ధమైన రాజపేట గురుకులం

గురుకుల పదకొండవ జోనల్ స్థాయి క్రీడలకు ముస్తాబైన రాజాపేట
13 విద్యాసంస్థల నుండి 1105 క్రీడాకారులు హాజరు....





**రాజాపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :** నేటి నుండి ప్రారంభమయ్యే జోనల్ స్థాయి క్రీడలకు రాజపేట గురుకులం ముస్తాబు కాగా 13 విద్యాసంస్థల నుండి 1105 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనపరచనున్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పదకొండవ జోనల్ స్థాయి క్రీడల(బాలుర)నిర్వహణకు సంబంధించిన సన్నాహక సమావేశం రాజాపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల లో నిర్వహించారు. ఇట్టి క్రీడలు 6వ, తేదీ నుండి 8వ, తేదీ వరకు జరుగుతాయి. ఈ క్రీడలకు రాజపేట గురుకుల పాఠశాల/ కళాశాల(బాలురు) వేదికగా ఎంపిక చేయబడింది. ఈ పోటీల్లో ఐదవ జోన్ యాదాద్రికి సంబంధించి 13 విద్యాసంస్థలోని 1105 మంది విద్యార్థులు, తొమ్మిది విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్,ఫుట్ బాల్, హ్యాండ్ బాల్,బాల్ బ్యాడ్మింటన్, టెన్నికైట్, ఖోఖో,క్యారమ్స్, చెస్, అథ్లెట్ క్రీడల నిర్వహణకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యులకు విధులను వివరించారు. .ఈ సమావేశంలో జోనల్ ఆఫీసర్ హెచ్.అరుణకుమారి,గురుకుల విద్యాలయ సంస్థ స్పోర్ట్స్ ఆఫీసర్ రుతుమణి,యాదాద్రి భువనగిరి జిల్లా డీసీఓ పి. సుధాకర్, జనగామ జిల్లా డి.సి.ఓ కె.శ్రీనివాస రావు,యాదాద్రి జోనల్ స్పోర్ట్స్ ఇంచార్జ్ జి.శ్రీనివాస్, జనగాం పి.డి ఎ.కిషన్,రాజాపేట పి.డి వై. వెంకటేశ్వర్లు,పి. ఈ. టి. శృతి,యాదాద్రి జిల్లా ప్రిన్సిపల్స్, రాజాపేట పాఠశాల/కళాశాల సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రీడల నిర్వహణకు అవకాశం కల్పించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కృష్ణ ఆదిత్య కి, యాదాద్రి జోనల్ ఆఫీసర్ హెచ్.అరుణ కుమారి, డి సి ఓ పి.సుధాకర్ లు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు వసతులు, పాటల కోసం క్రీడా మైదానాలను పూర్తిగా సంసిద్ధం చేసినట్లు నిర్వాహకులు చెప్పారు. మూడు రోజులపాటు ఆటల పండుగ : రాజపేట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో 11వ జోనల్ స్థాయి క్రీడలు ఈనెల 06వ తేది నుండి 08వ తేది వరకు అండర్14, అండర్17,అండర్19 విభాగాల్లో నిర్వహించే 9 రకాల క్రీడా పోటీల్లో 13 పాఠశాలల నుండి 1106 మంది విద్యార్థులు పాల్గొంటారని జోనల్ ఆఫీసర్ అరుణ కుమారి,యాదాద్రి భువనగిరి డి సి ఓ రాజాపేట ప్రిన్సిపాల్ పి.సుధాకర్,క్రీడా సమన్వయకర్త జి.శ్రీనివాస్,పిడి వై.వెంకటేశ్వర్లు బృందం వివరించారు.

## జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు.


రాజాపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఊట్కూర్ అశోక్ గౌడ్ జన్మదిన సందర్భంగా బుధవారం రాజపేట శివాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి లక్ష్మణ్, కాసోజు సంపత్, బిర్రు సురేష్, చిగుళ్ల బీరయ, ఎక్కల దేవి శ్రీహరి, కొన్ని విజయ్, కోయ ఉపేందర్, చింతం వేణు, జన్న సిద్ధులు, కాజా తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ రావును పరామర్శించిన రాజపేట నాయకులు

రాజాపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :



రాజపేట మండల టిఆర్ఎస్ నాయకులు బుధవారం మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించారు. అతని తండ్రి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రకోకుల జస్వంత్ తదితరులున్నారు.




## శివాలయాలకు పోటెత్తిన భక్త జనం

మోటకొండూర్,నవంబర్ 05, ప్రభాత వార్త:



కార్తిక మాసం అత్యంత పవిత్రమైన పౌర్ణమి పర్వదినాన్ని పురస్క రించుకొని శివాలయాలన్నీ భక్త జనసందోహంతో కిటకిట లాడాయి తెల్లవారుజామున నుంచే మహిళలు ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు శివనామస్మరణతో ఆలయాలు మారు మ్రోగాయి కార్తీక పౌర్ణమి వేడుకలు మండల కేంద్రంతో పాటు మండలంలోని చందపల్లి, చాడ, కాటపల్లి, మండల పరి ధిలోని వివిధ గ్రామాలలో బుధవారం ఉదయం నాలుగు గంటల నుండి మహిళలు ఇంటి ముందు తులసి గద్దెల వద్ద దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శివాలయాల్లో దీపం వెలిగించడం వల్ల పుణ్యం వస్తుందని భక్తులకు ప్రగాఢ విశ్వాసం భక్తులు ఉదయం నుంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి.ప్రత్యేకంగా ఆలయ పరిస రాల్లో కార్తీక దీపాలను 365 వత్తు లతో కూడిన దీపాలను వెలిగించి స్వామివారికి సమర్పించారు. ఆలయంలో హారతులు అర్పించారు.దీనిలో భాగంగా శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు, భక్తులు వెలిగించిన దీపాలకాంతులతో దేవాలయాలలో పండగ వాతావరణం నెలకొంది.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవ ఆహ్వాన పత్రం అందజేత.



**యాదగిరిగుట్ట, నవంబర్ 5, ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ సమీపంలో ఉన్న శ్రీ మణిదీపేశ్వరి విశ్వ జనని పరాశక్తి పీఠం లోటస్ టెంపుల్ 12వ, వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు పాలకవర్గం అందజేసి సత్కరించారు. ఈనెల 12వ, తేదీ నుండి 14వ, తేదీ వరకు మూడు రోజుల పాటు పుష్కర వార్షికోత్సవ వేడుకలు జరుగుతాయని పూజల్లో దంపతులు పాల్గొనాలని కోరగా, తప్పకుండా పూజల్లో పాల్గొంటానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. లోటస్ టెంపుల్ శాశ్వత గౌరవాధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, ఆధ్వర్యంలో వైదిక నిర్వహణ పాలకుర్తి సుధాకర గౌతమ శర్మ, గౌరీభట్ల శంకర శర్మలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అధ్యక్షులు బెజగం వెంకట నరసయ్య, కార్య నిర్వహక అధ్యక్షులు పొద్దుటూరి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు బెజగం శివకుమార్, ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్, కోశాధికారి బచ్చు చండేశ్వర్, కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## స్వామీవారికి ట్రాక్టర్, ట్రాలీ విరాళం.

**యాదగిరిగుట్ట, నవంబర్ 05,ప్రభాతవార్త:** యాదగిరి లక్ష్మి నర్సింహ స్వామికి జాన్ డీర్ డీలర్స్ ఆధ్వర్యంలో రూ. 11,50,000.విలువగల ట్రాక్టర్, ట్రాలీని దేవస్థానం ఇంచార్జ్ ఈ ఓ రవి నాయక్ కు అందజేశారు. జాన్ డీర్ డీలర్స్ వారు 1,50,000 ట్రాక్టర్లు అమ్మిన సందర్భంగా స్వామి వారికి ఈ విరాళము అందచేస్తున్నాము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ పి. సత్యశేఖర్, రాజు, గోపాలరెడ్డి, సుదర్శనరెడ్డి, రాజేష్ యాదవ్, ఆన్సన్, రాజేశం, ఇండియా సేల్స్ ఏరియా మేనేజర్ కైల్లాష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి ఉత్సాహం కోడూరులో వెల్లివిరిసింది

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 5 (ప్రభాత వార్త):*

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో విశిష్ట పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఉదయం అభిషేకం, హోమం నిర్వహించగా, ఉదయం 10 గంటలకు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు కోడూరు రామాలయం నుండి భక్తులు "జై హనుమాన్" అంటూ కోడూరు గుట్ట మీదికి ర్యాలీగా వెళ్లి, అక్కడ ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్‌పై ధ్వజారోహణ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ జండాలు ప్రతిష్ఠించి భక్తులు హర్షాతిరేకానికి లోనయ్యారు. కోడూరు, లోయపల్లి, నాణ్య తండా, కొమ్మాల తండా గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో స్వాములు, భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు ఆలయంలో స్వాముల కోసం భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేయగా, భిక్షా



సేవించిన స్వాములు భక్తులను ఆశీర్వదించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు భజన కార్యక్రమాలు, డీజే ఊరేగింపుతో గ్రామమంతా భక్తి వాతావరణంతో మార్మోగింది.

# మత్తు రహిత సమాజ స్థాపన కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు



*.నూతనకల్.. నవంబర్ 05 ప్రభాతవార్త..*

గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారినపడి తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువతకు సందేశాన్నిస్తూ, వారిలో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్నాడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామంలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న ప్రభాకర్ బుధవారం మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ లో గల యువ రైతులకు గంజాయి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని, అలాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ, చేతిలో ఫ్లెక్సీ, మైక్ పట్టుకుని విచిత్ర వేషాధారణలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభాకర్ తనకు గల సెలవు దినాలలో జాతరలు, ఉత్సవాలు వారపు సంతలు, రద్దీగా ఉన్న ప్రాంతాలలో మత్తు పదార్థాలు, మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త జన చైతన్య యాత్ర చేస్తూ యువకులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. యువత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని, కన్న తల్లిదండ్రుల లక్ష్యాన్ని నెరవేర్చాలని వారు యువతను కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నారాయణ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఐకెపి సెంటర్ నిర్వాహకులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తిక పౌర్ణమి వేడుకలు

*తిరుమలగిరి నవంబర్ 5 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలలో బుధవారం నాడు కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శివాలయాలలో భక్తులతో కిటకిటలాడాయి ఎక్కడ చూసినా భక్తులు శివనామస్మరణతో మారుమోగాయి వేకువ జాము నుండే అలయాలకు భక్తులు చేరుకొని శివునికి అభిషేకాలు అర్చనలతో పాటు కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక నిర్వహించారు శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి రోజు ఉసిరి స్థానము చేసి దేవాలయాలలో దేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి దొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదులుతున్నారు. భక్తులు దానధర్మాలు, నదీ పరివారక ప్రాంతాలలో పుణ్య స్నానాలు చేశారు. ఈ మాసంలో 365 ఒత్తులు తో దీపారాధన చేయడం వల్ల శివుని కృపకు పాత్రులు అవుతారని భక్తుల యొక్క నమ్మకం సాయిబాబా గుడిలో కిరణ్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని



వస్తువులతో దీపారాధన చేయడానికి సౌకర్యాలు ఏర్పాటు చేశారు సాయంకాలంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మండలంలోని ఉన్న దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు వారి వారి కోరికలను కోరుకుని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ మహా శివుని కృప అందరిపై ఉంటూ కాపాడాలని భక్తులు కోరుకున్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా అర్వపల్లి అయ్యప్ప స్వాముల భక్తి యాత్ర

*జాజిరెడ్డిగూడెంనవంబర్ 05(ప్రభాతవార్త)*

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదగిరిగురు స్వామి ఆధ్వర్యంలో అర్వపల్లి అయ్యప్ప స్వాములు భక్తి పరవశంతో విశిష్ట యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు అన్నవరం, సింహాచలం, పదవ శక్తిపీఠం, పురుహితికాదేవి, ద్వారక తిరుమల, ద్వారపూడి, రాజమండ్రి, కోటిలింగాల దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోదావరి నదిలో కార్తీక దీపాలను వదిలి, భక్తి సమాధిలో మునిగిపోయారు. తదనంతరం స్వాములు తిరిగి అర్వపల్లి గ్రామంలోని ఉమామహేశ్వర స్వామి, జంగమేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయాలను సందర్శించి కార్తీక దీపాలు వెలిగించారు. ఈ భక్తి యాత్రలో గురు స్వామి మల్లెబోయిన యాదగిరి స్వామి, గడస్వామి లింగంపల్లి సైదులు స్వామి, పేరు స్వామి వెంకన్న స్వామి, గడస్వామి సైదులు స్వామి, కత్తి స్వామి, ప్రవీణ్ స్వామి, కన్య స్వామి, సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు. యాత్ర మొత్తం భక్తి వాతావరణంలో సాగి, స్వాములు కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# కుక్కను తప్పించబోయి కారు బోల్తా

## మహిళ మృతి – ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు

*మోతె, నవంబర్ 5 ప్రభాత వార్త.*

.కుక్కను తప్పించబోయి అదుపు తప్పిన కారు బోల్తా కొట్టడంతో ఓ మహిళ మృతి చెందగా, ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలం లోని మామిళ్లగూడెం సమీపంలో బుధవారం చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన అనెపర్తి రాణి (38), భర్త అనెపర్తి సాయి, పిల్లలు జాహ్నవి, లోకేశ్ హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి కారులో బయలుదేరారు. మామిళ్లగూడెం వద్ద రహదారిపై అకస్మాత్తుగా కుక్క ఎదురుపడటంతో సడన్ బ్రేక్ వేయగా కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది. సమాచార అందుకున్న నేషనల్ హైవే సిబ్బంది తీవ్రంగా గాయపడిన రాణిని, గాయపడిన కుమారుడు, కుమార్తెను ఆస్పత్రికి తరలించగా, అన్నపర్తి రాణి మార్గమధ్యంలో మృతిచెందిందని, గాయపడిన ఇద్దరు చిన్నారులను ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై భర్త సాయిరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు



కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.




# తుంగతుర్తి లోఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*తుంగతుర్తి .నవంబర్ 5.(ప్రభాత వార్త):*



కార్తీక పౌర్ణమి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు శివాలయాలలో అభిషేకాలు నిర్వహించారు కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులు శివాలయాల్లో ,తమ తమ గృహాలలో కార్తీకదీపాలను అలాగే తులసి మాతకు దీపాలను ,ఉసిరి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొరకొండ రమేష్ సంధ్య ,స్వాములు ,కాంతయాచారి ,సత్యనారాయణ ,నిరంజన్ రెడ్డి ,శ్రీకాంత్ ,రాము ,సతీష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహా కవి దాశరథి కి ఘనంగా నివాళులు

*తుంగతుర్తి. నవంబర్ 5.(ప్రభాత వార్త):*

తెలంగాణ కోటి రతనాల వీణ...అని నినదించిన మహా విప్లవ కవి.. దాశరథి క్రిష్ణమాచార్యలు అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో మహకవి దాశరధి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళులర్పించి మాట్లాడుతూ తన కలం తో.. గళం తో.. స్వరాష్ట్రసాధన అకాంక్షను. ప్రజల్లో రేకేతించి పోరాటానికి సిద్ధం చేసిన మహనీయుడు దాశరధి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కొల్లూరి మహేందర్ ,కోరుకొప్పుల వెంకన్న, పొదిల అంజయ్య, జటంగి బక్కయ్య, చల్ల సోమన్న, కొల్లూరి లింగయ్య పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

*నాగారం నవంబర్ 5 ప్రభాతవార్త.*

సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య అన్నారు మండల పరిధిలోని ఫణిగిరి ఈదులపర్రె తండా గ్రామానికి చెందిన వంగూరి మనిషా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని రాష్ట్ర మంత్రివ ర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో ఆమె చికిత్స నిమిత్తం ఖర్చుల కొరకు 25వేల రూపాయల మంజూరైన చెక్కుని పంపిణీ చేశారు

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*నాగారం నవంబర్ 5 ప్రభాతవార్త.*

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం మహిళలు ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలను ఆలయాల వద్ద నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజామున లేచి తలస్నానాలు చేసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంకాలం సమయంలో గ్రామాలలో ఉన్న చెరువులలో కార్తీక దీపాలను వెలిగించి గంగమ్మ నది ఒడ్డుకు చేర్చారు ఈ కార్యక్రమంలో మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR**
**M.V.O.P. No. 325 of 2025**

**Between:**
Ramini Janakamma & others ...**Petitioners**

**AND**

Dugyala Akshay Kumar & others ...**Respondents**

To
Yatappa Paul Joseph, S/o. Yesu Raatnam, Age: 24 years, Occ: Private Job, R/o: H.No. 5-11-320/5, Shanthi Nagar Colony, Near Balaji Function Hall, Nalgonda District, Telangana State.

**NOTICE**

Please Take notice that the above named petitioner has filed the above M.V.O.P No. 325 of 2025 for Compensation against you and others and the said case stands posted to 14-11-2025 for your appearance. Therefore, you are hereby directed to appear before the above Hon'ble Court on dated: 14-11-2025 at 10.30 AM either in person or through an Advocate falling which the matter will be decided Expartly.

Hence, this NOTICE,
**[BY ORDER OF THE COURT]**

**P.SURAJ YADAV**
**ADVOCATE**
Flat No.202, 2nd Floor,
Nirman Towers,
East Marredpally
Secunderabad-026.

# హలో దళిత చలో ఢిల్లీ

## నవంబర్ 20న ఢిల్లీలో మహాధర్నా

నవంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడి సనాతన మనువాది రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షి ంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నవంబర్ 20న జరగబోయే హలో దళిత చలో ఢిల్లీ మహాధర్నాను జయప్రదం చేయాలని మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం నందు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ కు ముఖ్యఅతిథిగా మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎం ఆర్ పి ఎస్. తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ గవాయి పై జరిగిన దాడిని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇట్టి విషయంపై ఒక ట్విట్టర్ ద్వారానే స్పందించారు. కానీ విచారణ జరపలేదు, కావున రాజ్యాంగ విలువలను కాపాడాలని మహాధర్న కు పిలుపునిచ్చారు. చట్టాలు అమలు చేసే సుప్రీంకోర్టులోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయి పై దాడి జరగడం అమానుషం అని అన్నారు ప్రధానమంత్రి మోడీకి రాజ్యాంగంపై చట్టాలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేసి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో దళిత వ్యతిరేకంగా భావించవలసి వస్తుందని అన్నారు. రాబోయే కాలంలో జరిగే దళిత ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెరిపోతుల విల్సన్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు ఆశీర్వాదం మాదిగ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ ఎడ్ల ఉపేంద్ర మాదిగ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎడ్ల సమ్మయ్య మాదిగ, వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరపు సారన్న మాదిగ, జనగాం జిల్లా అధ్యక్షులు హనుమకొండ జిల్లా అధ్యక్షులు మైపాల్ మాదిగ, భూపాల్ మాదిగ సీనియర్ నాయకులు సింగారపు చిరంజీవి మాదిగ, పెండ్యాల స్వరాజ్, గీసుకొండ మండల అధ్యక్షులు తక్కలపల్లి రాజశేఖర్ మాదిగ, కమలాపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి నాగేశ్వరరావు మాదిగ, కొమురయ్య, అంబాల ఆనందం, పెండ్యాల శిరీష, కోట శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో నాయిని, కావ్య, నవీన్ యాదవ్

నవంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా బుధవారం బోరబండ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఉప ఎన్నికల ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శన చేస్తూ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలను వివరించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ "హస్తం" గుర్తుకు ప్రజలు ఐక్యంగా ఓటు వేసి శ్రీ నవీన్ యాదవ్ ని ఘన విజయం సాధింపజేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జనహితమే మా ధ్యేయం. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పతాకం ఎగరనుంది. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధిత ప్రాంతాలకు సిపిఎం

## హనుమకొండ పశ్చిమ మండల కమిటీ పర్యటన

నవంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:హనుమకొండ ప్రాంతంలో వరద బాధిత ప్రాంతాలకు సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎల్ దీపా నాయకత్వంలో పర్యటన జరిగింది. ఈ పర్యటన సందర్భంగా బృందం నాయకులు సిపిఎం మండల కార్యదర్శి వి. వీరన్న మాట్లాడుతూ ప్రారంభ సభలో సమ్మయ్య నగర్, గాంధీనగర్, తులసి బార్, చర్చి, గోపాల్పూర్ చెరువు మత్తడి, జవర్ కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, సిపిఎం గోపాల్పూర్ కాలనీ, దళితవాడ సిపిఎం ఇంజనీరింగ్ కాలనీ ప్రాంతాలలో పర్యటన ముగింపు సభ జరిగింది.. యుద్ధ ప్రాతిపదికన అన్ని డివిజన్లో పనులు జరిగే విధంగా అధికార యంత్రము అప్రమత్తంతో పనిచేయాలని, కోట్లాది రూపాయల ప్రజల ఆస్తులు కొట్టుకుపోయిన సర్వే చేసే బృందాలు కొన్ని ప్రాంతాల్లో సర్వే చేయట్లేదని అన్నారు. గోపాల్పూర్ గుడిసెల్ని చూసే నాథుడు లేడని అన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మొండిగా వ్యవహరిస్తున్నారు, దీనికి నిరసనగా ప్రజల్ని ధైర్యం చెబుతూ అన్ని ప్రాంతాలు తిరుగుతూ పోరాటమే మార్గము, ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుదాం అని ఈ ర్యాలీ ఈ పర్యటన జరిగింది అని అన్నారు. ఈ పర్యటనలో సిపిఎం మండల కమిటీ నాయకులు కే. రవీందర్, వి. రాజు, కడియాల ప్రసాద్, రమేష్, లత, అనిత రాధిక, సాంబన్న, సమ్మయ్య, లాలు, ప్రభాకర్, రవి నాయక్, సబిత, పావని తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నివాస గృహాల మధ్య పారిశుద్ధ కార్యక్రమం

నవంబర్ 5 కాజీపేట మండల్(ప్రభాతవార్త)



44వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో మున్సిపల్ సిబ్బంది చేత స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నివాస గృహాల మధ్య ఉన్నటువంటి పిచ్చి మొక్కల తొలగింపు,మురుగు కాలువల శుభ్రం,తడి,పొడి చెత్త సేకరించి లిఫ్ట్ చేయడం మొదలగు కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడ ఎసారంపల్లి.శ్రీనివాసరెడ్డి,డివిజన్ అధ్యక్షుడు, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్, రాజారపు స్వామి 44వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ గ్రామ అధ్యక్షుడు సిలువేరు కరుణాకర్ కాంగ్రెస్ నాయకులు మట్టెడ నరేష్, కొంకటి వెంకటయ్య గౌడ్, గూడెల్లి ఉపేందర్, ఆరూరి అరుణ్, జి డబ్ల్యూ ఎం సి శానిటరీ ఇన్స్పెక్టర్,రవీందర్ సానిటరీ జవాన్,శ్యాంసుందర్ మలేరియా సిబ్బంది జి.డబ్ల్యూ.ఎం.సీ ప్లాస్టిక్ టీమ్ సభ్యుడు, చిట్యాల.సంపత్,పాల్గొన్నారు

# విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

## పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలకంటి రాజేందర్

నవంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:బుధవారం పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పిడిఎస్యు నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50వ వర్ధంతి సభను హన్మకొండ , భీమారం లో, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య వక్తగా విచ్చేసిన న పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ దేశంలో అనేక విద్యా వ్యతిరేక విధానాలు ముందుకు వస్తున్నాయని, యుజిసి నూతన విధానాలు వలన యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాయని, విసిగా వ్యాపార వ్యక్తులు కూడా ఉండవచ్చు అనే అంశం యూనివర్సిటీలను వ్యాపార కేంద్రంగా మార్చేలా ఉన్నాయని, అంతేగాక యూనివర్సిటీలలో కార్పొరేట్ పెట్టుబడిదారులు రాజకీయ నాయకులు ప్రవేశిస్తున్నారని అన్నారు. నూతన విద్యా విధానం2020 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి విద్యార్థి పాఠ్య పుస్తకాలలో మతపరమైన , అంశాలను ప్రవేశపెడుతున్నదని ఈరోజు బెనారస్ లాంటి యూనివర్సిటీలలో జ్యోతిష్యము, కర్మ సిద్ధాంతాన్ని, భూత వైద్యము ప్రవేశపెడుతుందని అన్నారు. పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రను చేస్తున్నారని, అందులో భాగంగానే బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ శాతం కేటాయిస్తున్నారని, అంతే కాకుండా విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకుండా అనేకమైన ఇబ్బందులు పెడుతున్నారని, ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలో 18 వేల పైచిలుకు మూతపడ్డాయని అన్నారు. కనీసం కరెంట్ లేని స్కూల్స్ కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని, కూర్చోవడానికి బెంచ్ లు కూడా లేవని, పాఠ్యాంశాలు బోధించడానికి టీచర్స్ కూడా కరువయ్యారని, పాఠశాలలో మరుగుదొడ్లు లేవని, తక్షణమే రేవంత్ సర్కార్ మేల్కొని 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రతి యూనివర్సిటీల అభివృద్ధికికనీసం 500 కోట్లు అయినా కేటాయించాలని, మూతబడిన స్కూళ్లను తక్షణమే రీ ఓపెన్ చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ ఫీజ్ దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు అంకిత, పవని, సన్నీ, రమణ, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా కార్తీక పౌర్ణమిభక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

## వైభవంగా తులసీ పూజలు.. సత్యనారాయణ వ్రతాలు

పరకాల నవంబర్ 5 (ప్రభాత వార్త)

కార్తీక పౌర్ణమి సందర్భంగా పరకాల డివిజన్ లోని శివాలయాలు, పుణ్యక్షేత్రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలకు కార్తీక శోభ కార్తీక పౌర్ణమి మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు. ఇది మహాశివరాత్రితో సమానమైన పుణ్యదినం. కార్తీక పౌర్ణమి అటు శివునికి.. ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు కావడంతో కార్తీకదీపం వెలిగిస్తే మనం తెలిక చేసే పాపాలన్నీ హరించుకుపోతాయి అన్ని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసం అనగానే ముందుగానే చెప్పుకునేది దీపోత్సవం. ఈ మాసంలో భక్తులు దీపాలను వెలిగించడం అతి పవిత్రంగా భావిస్తారు. కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం డివిజన్ వ్యాప్తంగా నేత్రపర్వంగా జరిగాయి. ఆలయాలన్ని భక్తజనంతో కిక్కిరిసి కనిపించాయి. ఆలయాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు, కుటుంబ సభ్యులతో కలిసి కార్తీక దీపాలను ఉంచి నదిలో వదిలి భక్తిప్రపత్తులతో వెలిగించారు.

### జ్వాలాతోరణం..

.భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లను పల్లకిలో ఆశీనులనుజేసి మంగళవాయిద్యాల నడుమ ఆలయం ముందుభాగాన ఏర్పాటు చేసిన జ్వాలాతోరణం వద్దకు తోడ్కొని వచ్చి పూజా దికాలు నిర్వహించి, జ్వా లాతోరణాన్ని ప్రజ్వలింపచేశారు. ఈ జ్వాలాతోరణ భస్మాన్ని నుదుటన ధరించడం వలన ఆరోగ్యం, ఆయుష్షు, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం.



## పేదలకు ఉచిత వస్త్రదానం అభినందనీయం

మునగాల, నవంబర్ 5, ప్రభాతవార్త



:పేదలకు ఉచిత వస్త్ర దానం చేయడం అభినందనీయమని బతుకమ్మ సినిమా హీరో విజయభాస్కర్ రెడ్డి తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా శ్రీ కోదండ రామ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాల అనాథలు, వృద్ధులు అందించిన వస్త్రధారణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సేవా సమితి ఆధ్వర్యంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా, మానవ సేవే మాధవ సేవ గా భావించి సేవ చేయడం ప్రశంసనీయమన్నారు. మట్టి మనుషుల విచ్చు గొంతుక వేమూరి సత్యనారాయణ అని, పల్లె మూలాల నుంచి పేదలను, అభాగ్యులను, అనాథలను, నిరాదరణకు గురైన వారిని, శారీరక రుగ్మతలకు గురైన వారిని గుర్తించి, వారికి అండగా నిలబడుతూ "కోదండరామ సేవా సమితి" ఆధ్వర్యంలో సేవలు చేయడం అభినందనీయమని వారు అన్నారు. సేవాసమితి అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విగ్నేష్, వేమూరు సతీష్, సినీ ప్రొడ్యూసర్ వి . మురళీధర్ రాపోలు శ్రీనివాస్ పోలి శెట్టి నరసింహారావు . ఒరుగంటి ప్రభాకర్ ,వెంకటేశ్వర్లు. జల్లా జనార్ధన్ రావు. బారి లక్ష్మయ్య. గుండు లక్ష్మీ నారాయణ అల్లి చిన్న రామయ్య. బొమ్మ చిన్న వెంకన్న. చెర్వుపల్లి శ్రీనివాస్. కనకయ్య. బొబ్బిలి రాజా కిన్నెర వెంకటేష్ రేపూరి బాబు. వెంకయ్య. గోపి నరేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల బ్యూరో,ప్రభాతవార్త :



రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐకేపీ కేంద్రాల్లో రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని షరతులు లేకుండ కొనుగోలు చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతమని హెచ్చరించారు. జిల్లాలో వ్యవసాయానికి అనుకూలించని వాతావరం తో అన్నమో రామచంద్ర అనే పరిస్థితిలో రైతులు ఉన్నారనిఒకవైపు ఐకెపి కొనుగోలు కేంద్రాలలో నిలిచిపోయిన ధాన్యం సేకరణ, మరోవైపు మొలకెత్తిన ధాన్యంతో మొర పెట్టుకుంటున్న రైతుల గోస ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఒక వైపు మ్యాచర్ పేరిట రైతులను ఐకేపీ సెంటర్ ల లోనే పడిగాపులు పడుతుంటే రైతుల బాధలు కానరాని కాంగ్రెస్,బిఆర్ ఎస్ నాయకులు మాత్రం జూబ్లీహిల్స్ లో ఎన్నికల ప్రచారం లో మునిగిపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం,రైతు ఏడ్చిన రాజ్యం చరిత్రలో బాగుపడలేదని ఇప్పటికైనా స్థానిక మంత్రులు ఎమ్మెల్యే లు కళ్ళు తెరిచి, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచర్ నిబంధన లేకుండా జిల్లాలోని మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తుల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి ,పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, వివిధ మండలాల అధ్యక్షులు బూర శేఖర్ మిరియాల్ కార్ బాలాజీ, సొల్ల క్రాంతి కుమార్, రేపాక రామచంద్రం, పరమేష్, మొకిలి విజేందర్, కోడె రమేష్, లక్పతి నాయక్, పాల్గొన్నారు

## కామ్రేడ్ నల్ల నర్సింలు వర్ధంతి వేడుకలు

తిరుమలగిరి నవంబర్ 5 (ప్రభాతవార్త)



నల్ల నరసింహులు 32వ వర్ధంతి సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కామ్రేడ్ నల్ల నరసింహులు 32వ వర్ధంతి సందర్భంగా మన ఆలోచన సమితి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య చేను శ్రీనివాసులు మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుకూరి ప్రవీణ్ మెతుకు నరసింహ గిలకత్తుల రాము గౌడ్ తన్నీరు రాంబాబు చింతకింది సోమనారాయణ చింతకింది మురళి బూరుగుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

.. కోదాడ, నవంబర్ 5, ప్రభాతవార్త :

కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, కోదండ రామాలయం, గుంటి రఘునాథ స్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంతో పాటు అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయాల కి చేరుకున్నారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాక దృష్ట్యా ఆలయ కమిటీలు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## సామాజిక వేత్త మార్కండేయులుకు ఘనంగా సన్మానం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :

వేముల మార్కండేయులు ను ఘనంగా సన్మానించారు. పేద ప్రజలకు నిరంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించడానికి కృషి చేస్తూ అంకితభావం తో ప్రజలకు ప్రభుత్వం కు వారధిగా పని చేస్తున్న ప్రముఖ సామాజిక వేత్త వేముల మార్కండేయులు సేవలను గుర్తించి ను బుధవారం నెహ్రూనగర్ హనుమాన్ టెంపుల్ లో చేనేత తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు.. ధ్యావనపెల్లి సత్యనారాయణ కార్తీకపౌర్ణమి పండుగ రోజు శాలువ తో సత్కారం చేసి అభినందించారు. చేనేత కార్మికుల కోసం ఇంకా అనేక కార్యక్రమాలు చేయాలని కోరారు. బ్యాంకు రుణాలు ఇప్పించి చేనేత కార్మికులను ఆదుకోవాలని సత్యనారాయణ కోరారు . చేనేత కార్మికులకు కుటుంబాలకు పిల్లలకు విద్య వైద్య ప్రభుత్వం భరోసా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని ప్రభుత్వం ను కోరారు. అదే విధంగా ఇల్లు లేని నిరుపేద కార్మిక కుటుంబాలకు చేనేత కాలనీ ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని చేనేత తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్యావనపెల్లి సత్యనారాయణ కోరారు.

## మండల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములో ఉన్న సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టి సారించాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ పేర్కొన్నారు. మండల కేంద్రములోబస్ స్టాండ్ ఆవరణలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే సమస్యల పరిష్కారం దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి, యువజన సంఘాల జేఏసీ మండల కన్వీనర్ మామిడి విజయ్, బీసీ సంఘాల సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం, ఏనుగుల లింగన్న, ప్రజా సంఘాల నాయకులు సామ నర్సింహారెడ్డి, రమేష్, తిరుపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వానలలో మునిగిన రైతు నర్సయ్య ఆశలు

జాజిరెడ్డిగూడెం నవంబర్ 05 (ప్రభాతవార్త)

ఈ సీజన్ మొత్తం యూరియా కోసం నిద్రాహారాలు మాని పోరాటం చేసి పండించిన పంట చేతికి వచ్చే సమయానికే వర్షం ముంచేసిందని జాజిరెడ్డిగూడెం మండలం పొల్లంపల్లి గ్రామ రైతు పసుల నర్సయ్య కన్నీటి పర్యంతమయ్యారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఆయన పొలం నీటిలో మునిగి, అరుగాలం కష్టపడి పండించిన వరి నేలమట్టమైంది. "వరి నాటు పెట్టినప్పటి నుంచీ సకాలంలో యూరియా అందక ఇబ్బంది పడ్డాం. ఏదోలా కష్టపడి పంట నిలబెట్టుకున్నాం అనుకునే సమయానికే వానలు వచ్చి ముమ్మల్ని ముంచేశాయి. ఇప్పుడు పంట పోయి అప్పుల పాలమయ్యాం" అంటూ నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మా బాధను ప్రభుత్వం అర్థం చేసుకుని, నష్టపోయిన పంటకు తక్షణమే నష్టపరిహారం అందించాలని నర్సయ్యతో పాటు గ్రామ రైతులు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు



## ఇల్లు లేక ఇబ్బందులు

పంజాజిరెడ్డిగూడెంనవంబర్ 05 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్న తరుణంలో, జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామంలో మాత్రం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని మండల యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కోమరి మహేష్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు ఐదు తరాలుగా అర్వపల్లి గ్రామంలో భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, కానీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భూములు అని చెప్పి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోవడం వల్ల అక్కడి నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు గూడు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, ప్రజల మద్దతుతోనే ఎమ్మెల్యే మందుల సామెల్ అధిక మెజారిటీతో గెలిచారని గుర్తు చేస్తూ, మా సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అర్వపల్లి గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలి" అని యూత్ కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేకు విన్నవించినట్లు మహేష్ ముదిరాజ్ తెలిపారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులు అరెస్ట్

తుంగతుర్తి. నవంబర్ 5. ప్రభాతవా

దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ క్రాంతి కుమార్ బుధవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం పోలీస్ సిబ్బంది సిరి ఫంక్షన్ హాల్ దగ్గర పెట్రోలింగ్ చేయుచుండగా ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుచుండగా వారు పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా దొంగతనాలు, మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు మేడ్చల్ జిల్లాకు చెందిన గోపాయి వెంకటేష్, గోపాయి అక్షయ్ కుమార్, ముద్దంశెట్టి శ్రీవంశీ, అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన బొక్కబాలు మహేందర్, వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన దాసరి సాయిరాంలు గత రెండు నెలల నుండి ఒక గ్యాంగ్ గా ఏర్పడి రాత్రి, పగలు సమయాల్లో తాళం వేసిన ఇళ్లల్లో రెక్కీ నిర్వహించి రాత్రిపూటదొంగతనం చేయాలని నిర్ణయించుకొని తిరుగుతున్నట్లు విచారణలో తెలిపారు. వీరి నుండి కటింగ్ ప్లేయర్, స్క్రూ డ్రైవర్, ఇనుపరాడు, సుత్తి వస్తువులతో పాటు ఐదు సెల్ ఫోన్ ను స్వాధీనం పరుచుకొని ఐదుగురు నేరస్థులను కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. మండలంలో రాత్రిపూట ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు సమూహంగా ఏర్పడి అనుమానాస్పదంగా తిరిగినట్లయితే పోలీస్ స్టేషన్ కు కానీ డయల్ 100 ద్వారా కానీ సమాచారం నేరుగా ఇయ్యవచ్చని సమాచారం అందించినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు గుర్తుతెలియని వారు చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్నారని అట్టి వ్యక్తులు ఎవరైనా మోటార్ సైకిల్ పై అనుమానంగా తిరిగినట్లు వారిని గమనించి పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

## వైభవంగా కార్తీక దీపోత్సవం భక్తులతో శివాలయాలు కిటకికి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కార్తీక దీపోత్సవం బుధవారం రాత్రి గంభీరావుపేట మండలంలో వైభవంగా జరిగింది. కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో శివాలయాలకు తరలివెళ్లి దీపోత్సవాలు వెలగించి స్వామివారిని దర్శించుకున్నారు. మండలంలోని పలు గ్రామాలలో కార్తీక దీపోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# మాట ఇచ్చాడు నేడు నెరవేర్చారు

జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

రెండు దశాబ్దాల కల నెరవేరబోతుంది

వార్త కథనానికి పరిష్కారం..

*బొమ్మలరామారం నవంబర్ 5 ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టర్ హనుమంతరావు గ్రామ పరిధిలో భాగంగా మాటా ఇచ్చి నేడు నెరవేర్చారు పూర్తి వివరాలకు వెళ్తే వార్తా దినపత్రికల్లో ప్రభుత్వ భవనాలు మాకు కేటాయించారు అనే కథనాలు తో పాటు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కథనాలకు స్పందించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గత నెల 15వ తారీఖున బొమ్మలరామారం మండల కేంద్రాన్ని సందర్శించిన ఆయన వార్త కథనానికి స్పందించి కాలినడకన మండల కేంద్రంలోని నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను సందర్శించారు గ్రామస్తులు బీసీ హాస్టల్ వెనుక ఉన్న కాలనీలో డ్రైనేజ్ సమస్య ఉంది వెంటనే పరిష్కరించాలని నేరుగా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేయడంతో వెంటనే స్పందించిన కలెక్టర్ 8 లక్షల రూపాయలు మంజూరు చేశారు ఆ వెంటనే



మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ పాత భవనాన్ని కూల్చివేసి హద్దురాలు పెట్టి గ్రామ ప్రజల అభిప్రాయ సేకరణ తీసుకొని నిత్య మార్కెట్కు గ్రామపంచాయతీ ఆదాయానికి ఉపయోగపడేటట్టు గ్రామ ప్రజలు చేస్తే దానిని స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. 15 రోజుల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి మంగళవారం నాడు నిరుపయోగంగా ఉన్న బీసీ హాస్టల్ బిల్డింగ్ను కూల్చారు ఇచ్చిన మాట నెరవేర్చి నందుకు మండల కేంద్ర ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు.

## ఆలయాల్లో సామూహిక సత్యసాయి వ్రతాలు

*గుండాల, నవంబర్ 5 ప్రభాతవాకార్తీక*



పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో భక్తి పరవశంగా సామూహిక సత్యసాయి వ్రతాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ కాశి అన్నపూర్ణేశ్వర ఆలయం, శిరిడి సాయిబాబా ఆలయంలో భక్తులు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేదపండితుడు శ్రీనివాస్ శర్మ వేద మంత్రోత్సవాలతో సామూహిక వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక అనంతరం సాయిబాబా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



గంగాపురం, నూనెగూడెం, మాసానిపల్లి, రామ్నార, నీర్మాల, మోత్కూర్, అంబాల వంటి గ్రామాల నుండి భక్తులు కుటుంబ సమేతంగా తరలి వచ్చి పాల్గొన్నారు. సాయంత్రం ఆలయంలో భక్తులు దీపాలు, ప్రమిదలు వెలిగించి దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో కమిటీ సభ్యులు అనిల్ శర్మ, జువ్వాజి కృష్ణయ్య, నాంది సిద్ధారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆవుల సురేందర్, బజ్జు నాగరాజు, యాదగిరి, బొల్లం రాజు తదితరులు పాల్గొనగా భక్తుల భజనలతో, హారతులతో, వేదమంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో నిండిపోయింది.

## ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త*

: కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీహరి అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో భక్తి, వైభవం నిండిన వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచి భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం దీపాలతో, పూలతో అలంకరించబడగా, స్వామి శరణం అయ్యప్ప నినాదాలతో భక్తులు ఆలయాన్ని మార్మోగించారు. వ్రత కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశం, మాజీ అధ్యక్షులు మంచాల ప్రభాకర్, గురుస్వాములు దిండి సత్యం, చీకటిమల్ల రాములు, పోకల సోమన్న, సుగ్గుల చంద్రశేఖర్, ప్రభాకర్ పద్మాల, మిత్తింటి భాస్కర్, సభ్యులు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజు సత్యనారాయణ వ్రతం చేయడం విశేష ఫలప్రదమని, అయ్యప్ప భక్తి మనసును పరిశుద్ధం చేస్తుందని తెలిపారు. ఆలయ అధ్యక్షుడు నూనె



వెంకటేశం మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టినట్టు, భక్తుల సహకారంతో భవిష్యత్తులో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను విస్తరించనున్నట్టు తెలిపారు. వ్రతం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిపి, సాయంత్రం దీపారాధనతో కార్యక్రమం ముగిసింది. ఆలయ పరిసరాల్లో దీపాల వెలుగులు, భక్తి గీతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి.

## ఓలింగ నామస్మరణతో మారుమోగిన శివ క్షేత్రాలు

భక్తజనంతో కిటకిటలాడిన ఆలయాలు

ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షి ంచిన డిసిపి

*వలిగొండ, నవంబర్ 5 ప్రభాతవాకార్తీక పౌర్ణమి సందర్భంగా*

వలిగొండ మండల పరిధిలోని గ్రామాలు శివనామ స్మరణతో మారుమోగాయి. ముఖ్యంగా సంగం గ్రామంలోని భీమలింగేశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. మూడు కాలువల సంగమస్థలంలో వెలసిన ఈ పుణ్యక్షేత్రం సుమారు 250 ఏళ్ల చరిత్ర కలిగి ఉండగా, ప్రతి కార్తీక పౌర్ణమి రోజున వేలాది మంది భక్తులు ఇక్కడికి తరలివస్తుంటారు. భక్తుల విశ్వాసం ప్రకారం ఇక్కడ కొలువై ఉన్న భీమలింగేశ్వరుని దర్శిస్తే, పెళ్లి కాని యువతీ యువకుల వివాహాలు త్వరగా జరుగుతాయన్న నమ్మకం ఉంది. ఈసారి సుమారు 20 వేల మంది భక్తులు మూసీ నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. చుట్టుపక్కల ప్రదేశం అంతా ఓలింగ నామస్మరణతో మారుమోగిపోయింది.. భక్తుల సేవలో భాగంగా నోముల జంగారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని ఇతర దేవస్థానాల్లో కూడా కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. మత్స్యగిరిలోని పంచముఖ రామలింగేశ్వర స్వామి ఆలయం, రెడ్లరేపాకలోని భీమేశ్వర స్వామి దేవాలయం వద్ద కూడా వేలాదిమంది భక్తులు పూజలు నిర్వహించారు. డిసిపి అక్షాంష్ యాదవ్ ప్రత్యేక పూజలు...యాదాద్రి భువనగిరి జోన్ డిసిపి అక్షాంష్ యాదవ్ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిఘా పెంచి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాదరాజు ఉమా బాల నరసింహ, మాజీ సర్పంచులు కీసరి రాంరెడ్డి, కాసుల కృష్ణ, గ్రామ పెద్దలు వరికుప్పల మల్లేశం, కీసరి మల్లారెడ్డి, సురగంటి మురళీధర్ రెడ్డి, జక్కుల వెంకటేశం, ఉండాడి సత్యనారాయణ, బద్దం రాఘవరెడ్డి, మంద నరసింహ, తాడూరి లింగస్వామి, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు పంట నష్టపరిహారం అందించాలి

కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

*మోతె, నవంబర్ 5 ప్రభాతవార్త*



..తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణం నష్టపరిహారం చెల్లించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మోతె మండలంలోని సర్వారం గ్రామంలో ఆయన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడిన ఆయన మెంతా తుఫాన్ ప్రభావం తో రైతులు తీవ్రంగా నష్టపోయారని ,వారికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని. రైతు భరోసా కూడా త్వరగా అందించాలి" అని అన్నారు. అలాగే ఐకెపి కేంద్రాల్లో పోసిన తడిసిన ధాన్యాన్ని తేమశాతం కారణంగా తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, మిక్కిలినేని సతీష్ బాబు, ఏలూరు వెంకటేశ్వరరావు, పల్స్ మల్సూర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమం యథాతథం

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*



జిల్లాలో గురువారం నిర్వహించబడే గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమం యథా తథంగా జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు, ఉద్యోగులు తమ సమస్యలు, అభ్యర్థనలు, ఫిర్యాదులపై దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో నిర్దేశిత సమయాల్లో దరఖాస్తులను స్వీకరిస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు.

# చెకుముకితో విద్యార్థులకు సృజనాత్మక ఆలోచనలు

జిల్లా విద్యాశాఖ అధికారి కె, అశోక్



*సూర్యాపేట టౌన్,నవంబర్ 05, ప్రభాతవార్త:*

జిల్లా విద్యాశాఖ అధికారి కె,అశోక్ అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు గోళ్ళమూడి రమేష్ బాబు తో కలిసి"చెకుముకి సైన్స్ సంబురాల గోడ పత్రికను" తన చాంబర్ లో డిఇఓ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశాలకు అనుగుణంగా, జిల్లావ్యాప్తంగా అన్ని యాజమాన్యాలలోని ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు 7వ తేదీన పాఠశాల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12,000 మంది పైగా విద్యార్థులు పాల్గొంటున్న ఈ పరీక్ష విజయవంతానికి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు వనమాల వెంకటేశ్వర్లు కోరారు. సూర్యాపేట జిల్లా విద్యార్థులు గత సంవత్సరం నిర్వహించిన చెకుముకి పోటీలలో రాణించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి తమ సత్తా చాటారని గుర్తు చేశారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఈ చెకుముకి పరీక్షలో పాల్గొనవచ్చని తెలిపారు . ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు, గౌరవ అధ్యక్షులు వనమాల వెంకటేశ్వర్లు, కన్వీనర్ తల్లాడ రామచంద్రయ్య, వల్లపట్ల దయానంద్, సోమ సురేష్ , క్రాంతి కుమార్, పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ సునీత, ఉపేందర్, దేవరశెట్టి నాగరాజు, సెక్టోరియల్ అధికారి సూర్యనారాయణ పాల్గొన్నారు.